కర్నూలు | నంద్యాల వార్త



10 ఆగస్టు , 2022 బుధవారం పేజీలు 4

కర్నూలు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పై అవగాహన

కర్నూలుక్రైం, ఆగస్టు9, ప్రభాతవార్త: కర్నూలు నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఆధునిక అధిక నాణ్యత కలిగిన పర్సనల్ కిట్స్ కౌబాయ్ టోపి, చలువ అద్దాలు, విశ్రాంతి ఛైర్లను కర్నూలు ట్రాఫిక్ పోలీసులకు ఎస్పీ సిద్దార్థ కౌశల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సిద్దార్థ కౌశల్ మాట్లాడుతూ కర్నూలు పట్టణాన్ని సురక్షితమైన నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. రాబోయే రోజుల్లో కర్నూలు పట్టణంలో సీసీ కెమెరాలు పెంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు ప్రజల సహకారం కూడా తీసుకుంటామన్నారు. కర్నూలు నగరంలో పనిచేస్తున్న ట్రాఫిక్ పోలీసులను స్టడీ చేసి వారితోపాటు కర్నూలు పోలీసులకు కూడా ఆధునిక, అధిక నాణ్యత కలిగిన పోలీస్ కిట్స్ అందజేస్తామన్నారు. కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి 34ముఖ్యమైన ట్రాఫిక్ పాయింట్లు, ముఖ్యమైన జంక్షన్లలో హైపవర్ లౌడ్‌స్పీకర్లను ఏర్పాటు చేశామన్నారు. ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌తోపాటు ట్రాఫిక్ పై అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. బ్లాక్ స్పాట్స్‌ను కూడా గుర్తించామన్నారు. కర్నూలు పట్టణం శివారు ప్రాంతంలో అభద్రతభావం ఉండే ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్‌ను పెంచుతామన్నారు. క్రైం హాట్‌స్పాట్స్‌లో పెట్రోలింగ్‌ను కూడా పెంచుతామన్నారు. ప్రజల సంరక్షణకు మంచి సేవలు అందించే విధంగా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి.ప్రసాద్, డీఎస్పీలు యుగంధర్‌బాబు, కె.వి. మహేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ట్రాఫిక్ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం పడకేసింది..!

- డెంగ్యూ, మలేరియా రోగాలతో చిన్నారుల అవస్థలు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

వర్షాకాలంలో పారిశుద్ధ్య పలోపం వల్ల మండలంలోని పలు గ్రామా లలో ప్రజలు, చిన్నారులు, వృద్ధులు అంటురోగాల భారీన పడి డెంగ్యూ, మలేరియా వ్యాధులతో అల్లాడుతున్నప్పటికి సంబంధిత అధికారులు ఏమా త్రం పట్టించుకోవడం లేదని మండల ప్రజలు వాపోతు న్నారు. వివరాల్లోకి వెళ్లితే ..

బండిఆత్మకూరు, ప్రభాతవార్తః

శ్రీశైలం రిజర్వయర్‌కు వరద ఉధృతి పెరిగింది. జలశయం నుండి జాలువారుతున్న నీటితో కనువిందు చేస్తుంది. ఎగువన జలశయాల నుండి వచ్చిచేరుతున్న నీటితో పోటేత్తుతుంది. కృష్ణమ్మ తల్లి గళగళలతో వడివడిగా ముందుకు సాగుతుంది. పాల నురుగల జలదారలతో డ్యాం నుండి రివ్వున గసిపడుతు సందర్శకులను పరవశింపజేస్తుంది.

ఎగువ నుండి తరలివస్తున్న జల ఉధృతితో శ్రీశైలం డ్యాం తోనికి సులాడుతుంది. ఈక్రమంలోనే రిజర్వయర్ వద్ద కృష్ణమ్మ జల్లులతో సందడి చేస్తుండడం తో యాత్రికుల రద్ది పెరుగు తుంది. ఎగువ ఉన్నా జలశ యాల నుండి వచ్చిచేరుతున్న నీటిని జలవనరులశాఖ అదికారులు అంచనాలు వేస్తు అప్రమత్తంగా ఉన్నారు. జల శయం క్రస్ట్‌గేట్ల సంఖ్యాను పెంచుతూ గరిష్టస్థాయి నీటి నిల్వలను మెయింటినేన్స్ చేస్తున్నారు. కాగా వరద ప్రవహ వేగం పుంజుకోవడంతో 6 రెడియల్ క్రస్ట్‌గేట్లను తేరచి దిగువ సాగర్‌కు నీటిని విడుదల చేయడం జరుగుతుంది. శ్రీశైలం 6రెడియల్ క్రస్ట్‌గేట్లను ఒకోక్కటి 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి స్పిల్‌వే గుండా 1,67, 898 క్యూసేక్యుల నీరు సాగి పోతుంది. వరద నీరు అత్యదిక క్యూసేక్యులు చేరడంతో డ్యాం జలకళను సంతరించుకుంది. శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్లను తేరచి స్పిల్ వే ద్వారా 31,248 క్యూసేక్యుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 38,164 క్యూసేక్యుల నీరు, సుంకేసుల నుండి 1,01,842 క్యూసేక్యుల నీరు, మొత్తం 1,71,254 క్యూసేక్యుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. శ్రీశైలం రిజర్వయర్ మంగళ వారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884. 70 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 213. 8824 టియంసిలుగా నమోదు అయింది. అదే విధంగా వచ్చి చేరుతున్న వరద నీటి ప్రవా హంతో తెలంగాణా రాష్ట్రం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసేక్యుల నీరు విడుదల చేయడం జరుగు తుంది. కుడిగట్టు జల విధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 30, 833 క్యూసేక్యుల నీరు విడు దల చేయడం జరుగుతుంది.

శ్రీశైలంప్రాజెక్టు, ప్రభాతవార్త :

రౌడీలదే రాజ్యం..!

- నంద్యాల జిల్లా కేంద్రంలో 172 మంది రౌడీషిటర్లు
- ప్రజారక్షణలో పోలీసుల వైఫల్యం
- నిఘా విభాగం అట్టర్‌ప్లాప్

నంద్యాలలో రౌడీలదే రాజ్యంగా మారింది. జిల్లా కేంద్రంలో 172 మంది రౌడీషీటర్లు ఉన్నారు. రౌడీయిజం, గుండాయిజం, హత్యలు, దోపిడీలు చేయడంలో రౌడీలు దిట్టా. శాంతిభద్రత పరిరక్షణలో పోలీసులు వైఫల్యం చెందారు. దారుణాలు జరుగుతున్నప్పటికి పోలీస్ నిఘా యంత్రాంగం పూర్తిగా విఫలమైనట్లు అరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నంద్యాల పట్టణంలో గడిచిన ఐదు సంవత్సరాల్లో 32 హత్యలు జరిగాయి. వాటిలో రౌడీషిటర్లే హత్యలు పరంపరంగా సాగింది. హత్యలకు, దారుణాలకు, అసాంఘీక కార్యకలాపాలకు నంద్యాల అడ్డాగా మారింది. ఏదేశమెగినా, ఎందుకాలిడినా పాగడరా నంద్యాల్లో జరిగే హత్యల సంఘటనలు ఉమ్మడి జిల్లాలో జరగని హత్యలు దారుణాలు, దోపిడీలు, దొంగతనాలు పెట్రేగిపోవడంతో పాటు ఎక్కడా ఇంత దారుణమైన హత్యలు జరగడం లేదు. వ్యక్తిగత కక్షలు, భూ వ్యవహారాలు, అర్థికలావాదేవిలతో విభేదాలు, కొందరు రౌడీషిటర్లు అజ్యం పోస్తున్నారు. హత్యలు చేయడానికి, చేయించడానికి ముందుకు వస్తున్నారు. కరుడు కట్టిన రౌడీషిటర్లపై పోలీసులు నిఘా ఉంచకపోవడంతో వరస హత్యలకు పాల్పడుతున్నట్లు విమర్శలున్నాయి.

నంద్యాల క్రైం, ఆగష్టు 9, ప్రభాతవార్తః ఒకప్పుడు ఫ్యాక్షన్ రాజకీయాలు హత్యలతో రక్తవిందురంగా మారిన నంద్యాల జిల్లాలో రౌడీల రాజ్యమ యమయింది. ఫ్యాక్షన్ రాజకీయాలు క్రమేణ తగ్గిపోయాయి. కొంతకాలంగా ప్రజల్లో వచ్చిన చైతన్యపుణ్యామా అంటూ అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్నారు. చిన్నపాటి ఘర్షణలతో రౌడీలు దౌర్జన్యం చేసు్ కత్తులు దూస్తున్నారు. అధికంగా రౌడీషిటర్లే నంద్యాలలో హత్యలు చేయడానికి పాల్పడ్డారు. గత మూడు సంవత్స రాల్లో నంద్యాల్లో బాలాజీ కాంప్లెక్స్‌లో తిరువీధి వెంకటసుబ్బయ్య, ప్రముఖ న్యాయవాది సుబ్బరాయుడు, దేవనగర్ లో రాజశేఖర్, సాయిబా బానగర్ హత్య ఇలా రాసుకుంటూ పోతే రౌడీషిటర్లు హత్యలకు పాల్పడడం పోలీస్ రికార్డులలో పేజి పుటల్లో నిండివున్నాయి. అడపాదడపా ఫ్యాక్షన్ హత్యలయితే మిగతావి రౌడీషిటర్లు హత్యలకు పాల్పడడం స్పష్టంగా కనబడుతుంది. 2018 నంచి 2021 వరకు నంద్యాల సబ్‌డివిజన్‌లో హత్యల వెనుక రౌడీల హస్తం స్పష్టం గా కనిపిస్తోంది. హత్యలు, దొంగత నాలు, దోపిడీలతో నంద్యాల ప్రజలు భయం గుప్పెట్లో బిక్కుబిక్కుగా బ్రతు కుతున్నారు. ప్రశాంతతకు నిలయమైన నంద్యాల నేడు హత్యల పరంపరకు నిలయమైపోయింది. మట్కా, పేకాట, రియల్‌ఎస్టేట్ దందా వ్యాపారులకు రౌడీషిటర్లు కొమ్ముకాస్తున్నారు. రాష్ట్రంలో జరిగే హత్యల్లో నంద్యాల రౌడీషిటర్లు ప్రవేశిస్తున్నట్లు తెలుస్తోంది. నూతనంగా ఏర్పడిన నంద్యాల జిల్లా కేంద్రంలో మొట్టమొదటి సారిగా హోంగార్డు శేఖర్, నాడు సురేంద్ర కుమార్ పోలీసులను నడిబొడ్డున వెంటాడి వేటాడి అతికిరాతంగా చంపిన సంఘటన పోలీస్ వ్యవస్థకే మాయని మచ్చగా ఏర్పడింది. జిల్లా ఎస్పీ, ఎఎస్పీ, డిఎస్పీ, 6 మంది సిఐలు, 10 ఎస్ఐలు, ఎస్‌బి, ఇంటలిజెన్సీ వందలాది మంది కాకీలు విధులు నిర్వహిస్తున్నా నంద్యాలలో నేరాలు అదుపులోకి రావడం లేద. రౌడీల కదలికలపై పూర్తిస్థాయిలో దృష్టి సా రించలేదన్న విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. పట్టపగలే హత్యలు జరుగు తున్నప్పటికి రౌడీషిటర్లను కట్టడిచేసే పోలీస్ యం త్రాంగం దారుణంగా విఫలమయినట్లు ప్రజలు అరోపిస్తు న్నారు. రౌడీషిటర్లకు రాజ కీయ అండదండలు పుష్కలంగా ఉన్నట్లు ప్రజలు అరోపణలు చేసు్న్నారు. రౌడీ షిటర్లకు కాకీలకు లావాదేవిలు ఉన్నట్లు వినికిడి. రౌడీల వెనుక పోలీసుల హస్తం ఉన్నట్లు బహిరం గంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. కాకీల సైతం మట్కా, రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు భాగస్వాములుగా ఉండడం వల్ల నేర నియంత్రణ నంద్యాల్లో అదుపులేక పోవడం కారణమని తెలుస్తోంది. ఇలా రౌడీషిటర్లు హత్యలు, మానభంగాలు చేసుకుంటూపోతే నంద్యాల పట్టణంలో ప్రజారక్షణకే భంగం వాటిల్లుతుందని ప్రజలు వాపోతున్నారు.

గిరిజన సమస్యలు పరిష్కరిస్తాం - కలెక్టర్

: ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు
: గిరిజనుల సంక్షేమానికి పెద్ద పీట - కర్నూలు ఎంపీ
: గిరిజన అభివృద్ధిలో ఏపీ భేష్ - పాణ్యం ఎమ్మెల్యే

కర్నూలు, ఆగస్టు 09, ప్రభాతవార్త : ఆదివాసీల అభివృద్ధి విషయంకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని జిల్లా కలెక్టర్ కోటేశ్వరావు ప్రకటించారు. స్థానికంగా ఉన్న గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఇప్పటికే ఉన్న పథకా లను మరింత సమర్థవంతంగా గిరిపు త్రులకు అందేలా చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ పేర్కొన్నారు. మంగళ వారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కర్నూలు ఎంపీ డా. సంజీవ కుమార్, పాణ్యం శాసన సబ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి యస్ వి నాగేశ్వర రావు, జిల్లా గిరిజన సంక్షేమాధికారి పి.వెంకట లక్షుమ్మ, గిరిజన సంఘాల నేతలు, విద్యార్థి సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన గీతముతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్క రించుకొని ఆదివాసులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం కర్నూలు జిల్లాలో 22.71 లక్షల జనాభా ఉండగా ఇందులో గిరిజనుల జనాభా 0.29 లక్షలు అని పేర్కొన్నారు. కొందరు గిరిజన నాయకులు ప్రస్తావించిన సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కర్నూలు పార్లమెంట్ సబ్యులు డా. సంజీవ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అణగారిన వర్గాల సంక్షేమానికి మన ప్రబుత్వం పెద్దపీట వేస్తోందని తెలియచేశారు. చదువుతోనే ప్రగతి సాధ్యమని, పిల్లలను బడికి పంపితే ఆర్థిక భారం తల్లి తండ్రుల మీద పడకుండా చదివించే బాధ్యత ప్రబుత్వం తీసుకుంటుందని అన్నారు. ఆదివాసుల సమస్యల పరిష్కారానికి చదువే ఏకైక మార్గమని పిల్లలందరు బాగా చదివి భారత రాష్ట్రపతి, డాక్టర్, కలెక్టర్, ఎస్పీ వంటి స్థాయిలకు చేరాలని తెలియచేశారు. ప్రతి ఒక్కరి సమస్యల కోసం నిరంతరం కృషి చేసి వాటిని పరిష్కరించేల చర్యలు తీసుకుంటామ న్నారు. అలాగే పార్లమెంట్ సమావేశా లలో పత్తికొండ నియోజకవర్గంలో ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. పాణ్యం శాసనసబ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ 1994 నుంచి నేటి వరకు ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసుల దినోత్సవం నిర్వహించుకుంటున్నామని పేర్కొ న్నారు. గిరిజనులకు అన్యాయం జరిగితే సహించేది లేదని ప్రబుత్వం అండదం డాలు ఎల్లపుడు ఉంటాయ న్నారు. గిరిజనుల సమస్యల పరిష్కా రానికి తను ఎల్లవేళలా అందుబాటులో ఉండి కృషి చేస్తానన్నారు. గిరిజనుల అభివృ ద్ధికి తమ ప్రబుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. నాయకులు ప్రస్తావించిన సమస్యలను జిల్లా కలెక్టర్ గారితో చర్చించి న్యాయం చేస్తామన్నారు.

గిరిజనులలో ఉన్న వివిధ తెగల సమస్యల గురించి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కైలాస్ నాయక్, ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.చం ద్రప్ప, ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజు, జాతీయ లంబాడ సంఘం ఆర్.యోగేష్ నాయక్, వ్యవస్థాపక అధ్యక్షులు బంజార ధర్మసేన రాజారామ్ నాయక్, డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సబ్యులు శ్రీనివాస్ నాయక్ లు తదితరులు పాల్గొని ప్రసంగించారు. పిల్లలు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకు న్నాయి. నృత్యం చేసిన పిల్లలకి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు పి.గోవిందు, జిల్లా అధ్యక్షులు గిరిజన ఉద్యోగుల సంఘం బి.మద్దిలేటి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిజన ఉద్యోగుల సంఘం రాముడు నాయక్, ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మోట రాముడు, ఆల్ ఇండియా అధ్యక్షులు శ్రీనివాసులు నాయక్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మోపురి సూర్య, సుగ్గాలి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గుండాల నాయక్, టి ఎన్ ఫ్ జిల్లా అధ్యక్షులు రామరాజు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సబ్యులు బిజెపి ఎస్టి మోర్చా రామ చంద్ర నాయక్, వైసిపి ఎస్టీ సెల్ నాయకులు భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వేటగాడి చిక్కుకు..

పెద్దపులి బలేనా..!

- అనుమానాస్పదంగా పెద్దపులి మృతి
- వాగులో కొట్టుకొచ్చిన పెద్దపులి మృతదేహం

వెలుగోడు, ఆగష్టు 9, ప్రభాతవార్త: బుడుగుల వాగులో కొట్టుకొచ్చిన పెద్దపులి మృతదేహం వేటగాడి చిక్కుకు మృతి చెందిందా లేక మరేదైన కారణం వుందా అని అధికారులు విచారిస్తున్నారు. సోమవారం నల్లమల అడవిలో బుడుగుల వాగులో మృతి చెందిన పెద్దపులి కొట్టుకొచ్చిన సంఘటన కలకలం రేపింది. ఈ విషయంపై మంగళవారం వై.యస్.ఆర్.స్మృతివనం నందు జరిగిన విలేకర్ల సమావేశంలో మార్కాపురం డి.ఎఫ్.ఓ. విఘ్నేశ్వరప్ప, దోర్ణాల సబ్ డి.ఎఫ్.ఓ. స్నేహిత్‌రెడ్డి మాట్లాడుతు పెద్దపులి మృతి చెంది వాగులో కొట్టుకొచ్చి నట్లుగా చేపలు పట్టేవారు ఈ విషయాన్ని ఎఫ్.ఎస్.ఓ. శ్రీనువాసులుకు సమాచారం అంధించగా ఆయన వెలుగోడు అటవిశాఖ అధికారులకు తెలుపడం జరిగింద న్నారు. మృతి చెందిన ఆడపులి వయస్సు సుమారు ఎనిమిది ఏళ్ళు ఉంటుందని, పులి మెడకు ద్విచక్ర వాహనాలకు వాడే క్లచ్ వైర్ ఉచ్చు బిగించుకోవడం వల్ల మృతి చెందినట్లుగా తెలుస్తుందన్నారు. అది ఎక్కడ మృతి చెందిందో దర్యాప్తు చేస్తామని వారు తెలిపారు. గత కొద్ది రోజులుగా వర్షాలు భారీగా పడడంతో వర్షపు నీరు ఉధృతికి కొట్టుకొచ్చినట్లు తెలుస్తున్నదని, పులి మృతిచెంది ఆరు రోజులు అయినట్లుగా తెలుస్తున్నదన్నారు. గుండు మల్లాలమ్మ బేస్ క్యాంప్‌కు తరలించి పశు వైద్యాది. కారులతో పంచనామా చేయించి అంత్యక్రియలు చేసినట్లుగా వారు తెలిపారు. పెద్దపులి మృతి చెందిన సంఘటనలో అటవిశాఖ అధికారుల నిర్లక్ష్యం ఉంటే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో ముగిసిన మొహర్రం..

- మాతం ఊరేగింపులో శోకగీతాలు ఆలపిస్తూ రక్తం చిందిన షియా ముస్లింలు
- పెద్ద సంఖ్యలో పాల్గొని మాతం తిలకించిన ప్రజలు
- మాతంలో పాల్గొన్న నవాబ్ వంశీకుడు మీర్ ఫజల్ ఆలీఖాన్

బనగానపల్లెరూరల్, ఆగస్టు9, ప్రభాతవార్త: మహమ్మద్ ప్రవక్త మనుమలైన హసన్, హుస్సేన్‌ల మృతికి సంతాప సూచకంగా బనగానపల్లె పట్టణంలో జులై 31న ప్రారంభమైన మొహర్రం వేడుకలు మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. మధ్యాహ్నం స్థానిక నవాబు కోటలోని నవాబ్ వంశీకుల ఆషుర్‌ఖనాలో నవాబ్ వంశీకులు మీర్ ఫజల్ ఆలీఖాన్ వారి కుటుంబీకుల మల్లిస్ ప్రార్థనల అనంతరం ప్రారంభమైన ఆలంల(పీర్ల)ఊరేగింపు పోస్టా ఫీసు, ఆస్థానం, సర్కిల్ కార్యాలయం, పాతబస్టాండ్ మీదుగా బయలుదేరి జుర్రేరుగట్టున పీర్లను నీళ్లు చల్లి దట్టీలను ఒకప్రత్యేక పేటికలో ఉంచటంతో ముగిసింది. స్తానిక నవాబుకోట నుంచి ప్రారంభమైన ఈ ఊరేగి ంపులో షియా తెగకు చెందిన ముస్లింలు ఆలంల ఊరే గింపులో శోకగీతాలు ఆలపిస్తూ ఎద పై చురకత్తులతో రక్తం చిందేలా కొట్టుకుంటూ ఊరేగింపు నిర్వహించారు.

ఈ ఊరేగింపులో నవాబు వంశీకులు నవాబ్ మీర్ ఫజల్ ఆలీఖాన్ ఆయన కుమారుడు గులాం ఆలీఖాన్ వారి కుటుంబీకులు మాతం చేసుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు. సాయంత్రం మొహర్రం వేడుకల్లో

కొండపేట పెద్దపీర్ల చావిడిలో పది రోజులుగా పూజలందుకున్న హసన్, హుస్సేన్ పీర్లను బీబీ ఫాతిమా పీర్లను జుర్రేరు గట్టును నిమజ్జనం చేసి దట్టీలను నీళ్లు చల్లి ఒక పేటికలో భద్రత పరచడంతో ఆఖరి గట్టమైన షహదత్ వేడుకలు ముగిసాయి. మొహర్రం సంతాప సూచకంగా పట్టణంలో సినిమా హాళ్లను బంద్ చేశారు. తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్ తరువాత అంతే ఘనంగా మాతం జరుపుకుంటూ ఈ వేడుకల్ని చూసేందుకు పట్టణ ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చారు. భారీ పోలీస్ బందోబస్తు : మొహర్రం షహదత్ ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐలు శంకర్ నాయక్, రామిరెడ్డిలు, పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

జిల్లాలో.. రెండు స్కిల్ హబ్స్..

: ఆంధ్రప్రదేశ్ ర్రాష నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రకటన

కర్నూలు, ఆగస్టు 09, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాలోని యువతీ యువకులకు కర్నూలు నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాల యందు, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్స్ యందు మరియు యెమ్మిగనూరు లోని ప్రబుత్వ కళాశాల యందు డోమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్స్ యందు మూడు నెలల ఉచిత శిక్షణ ఇచ్చి కేంద్ర, రాష్ట్ర సర్టిఫికెట్ తో పాటుగా, ఉద్యోగ అవకాశం కల్పించటం జరుగుతుంది. దీనికి 18 సంవత్సరాల నుండి 27 సంవత్సరాల వయసు గల వారు అర్హులు. వీరు ఏదైనా డిగ్రీ, ఏదైనా పీ.జి, బి. టెక్ 2017, 2018, 2019, 2020, 2021, 2022 సంవత్సరాలలో పూర్తి చేసి ఉండవలెను అని జిల్లా నైపుణ్యభివృద్ధి సంస్థ అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి తెలియజేశారు. శిక్షణ కొరకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంబందిత వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోగలరు.

ఎంపీ గోరంట్ల మాధవ్‌పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం..

ఆదోనిటౌన్, ఆగస్టు09, ప్రభాతవార్త : ఎంపీ గోరంట్ల మాధవ్‌పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమని, కురువ కులస్థుల జోలికొస్తే వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆదోని కురువ సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు ఎంపీపై మార్ఫింగ్ వీడియోలను ఖండిస్తూ కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆదోని కురువ సంఘం అధ్యక్షులు కురువ మల్లికార్జునరెడ్డి మాట్లాడారు. గొర్రెల కాపరుల వృత్తిలో ఉన్న కురువ కులస్థుడైన ఎంపీ గోరంట్ల మాధవ్‌పై అసత్య ప్రచారం చేయడ తగదన్నారు. ఇలాంటి ఆరోపణలు చేసే వారిపై క్రిమినల్ కేసు పెడతామన్నారు. కొంతమంది నాయకులు మీ ప్రవర్తనలో మార్పు రాకపోతే మీకు తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. సీనియర్ అడ్వకేట్ తాయన్న, నల్లారెడ్డి మాట్లాడుతూ ఎంపీ గోరంట్ల మాధవ్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, చట్టసభల్లో కురువలు ఉండడాన్ని జీర్ణియించుకోలేని కొంతమంది అక్కసు కక్కుతున్నారన్నారు. రాష్ట్రంలో 35 లక్షల వరకు కురువ ఓటర్లు ఉన్నా మా ఓటు విలువ మీకు తెలుస్తుందన్నారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు కురువ బసవరాజు, ఉసేనప్ప, ఉలిగప్ప, మహానందరెడ్డి, అనిమిరెడ్డి, కృష్ణ, గంగన్న, కె.వి.మల్లికార్జున, కురువ ముకుందా, మాదాసి మాదారి కురువ అయ్యాళప్పలు, కురువ కులస్థులు పాల్గొన్నారు.

మండలంలో పారిశుద్ధ్యం పడకేసింది

(మొదటి పేజీ తరువాయి) బండిఆత్మకూరు మండలంలో 19 గ్రామాలున్నాయి. ఇందులో అన్ని గ్రామాల్లోను డ్రైనేజి వ్యవస్థ లేక నీరంతా రోడ్లపై నిలిచిపోవడంతో దోమలకు పుట్టినిల్లుగా మారిపోయింది. ఏ కోదూరులో పూర్వకాలం నుంచి ఒక దిగుడు బావి ఉన్నది ఆ బావికి ప్రహరి గోడలు లేక చిన్నారులు అందులోపడి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలున్నప్పటికి ఏ అధికారి స్పందించరు. బావిలో వేసిన చెత్తాచేదారంతో ఆ ప్రాంతమంతా దుర్వాసనతో నిండుకొని వుంది. దారినపోయే ప్రజలు, అధికారులు సైతం ముక్కులుమూసుకొని పోయేంతంటి దుర్గంధపు వాసన వస్తున్నప్పటికి గ్రామసచివాలయ ఉద్యోగులు గానీ మండలస్థాయి అధికారులు గానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. పరమటూరు గ్రామంలో డ్రైనేజి లేక నీరు నిల్వ ఉండి మురికినీరుగా మారి దుర్వాసన వస్తుంది. బి కోదూరు గ్రామంలో అధిక వర్షాలకు డ్రైనేజి వ్యవస్థ లేక రోడ్లపై నీరు నిలిచి ఉంది. సచివాలయ ఉద్యోగులు గానీ, పారిశుద్ధ్య కార్మికులు ఏ గ్రామంలో కూడ డ్రైనేజి శుభ్రపరిచిన దాఖలాలు కనబడడం లేదు. ప్రతి గ్రామ పంచాయితీకి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది. గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం అధికంగా ఉండడంతో కనీసం శుభ్రం చేయకపోవడంతో పాటు కనీసం బ్లీచింగ్ పౌడరు కూడ చల్లిన దాఖలాలు ఎక్కడా లేవు. దోమల కోసం ఫాగింగ్ చేయాల్సి ఉన్నప్పటికి మండలంలో ఏ గ్రామంలోను ఫాగింగ్ చేసినట్లు కనపడడం లేదు. వచ్చిన నిధులు ఏమవుతున్నాయో అధికారులకే తెలియాలి. కనీసం సంబంధిత మండల అధికారులు, గ్రామ సచివాలయాల సిబ్బంది తమ గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగుకు కృషిచేయాలని వ్యాధుల భారీనుంచి ప్రజలను కాపాడాలని అయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రశాంతంగా ముగిసిన మొహరం వేడుకలు

ఆస్పరి,ఆగస్టు 9,ప్రభాతవార్త : మత సామరస్యానికి ప్రతీకగా మొహరం పండుగ వేడుకలను 9రోజుల పాటు జరుపుకుంటూ మంగళవారం ప్రశాంతంగా యేటికి పోవడంతో మొహరం వేడుకలు ముగిశాయి. మండల కేంద్రమైన ఆస్పరి,తంగరడోన, బిల్లేకల్లు, హాలిగేర, శంకరబండ, చిరుమాన్‌దొడ్డి, కైరుప్పుల తదితర గ్రామాల్లో మొహరం వేడుకలు 9రోజుల పాటు పీర్లచావడిలో కొలువు ఉంచిన పీర్ల దేవుళ్లను ఎంతో భక్తిశ్రద్ధలతో కులమతాలకు అతీతంగా జరుపుకుంటారు. చివరిరోజు యేటికి వెళ్లే సమయంలో భక్తులు గంధం చల్లుకుంటూ సాహసేన్ అంటూ చిందులు వేస్తూ యేటికి తరలివెళ్లారు. అలాగే మండల కేంద్రమైన ఆస్పరి మేజర్ గ్రామ పంచాయతీలో మొహరం వేడుకలు ప్రశాంతంగా ముగియడంతో ఆస్పరి సర్పంచ్ మూలింటి రాధమ్మ,జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్రలు ఆలూరు సిఐ ఈశ్వరయ్య,ఎస్ఐ వరప్రసాద్,సిబ్బందికి,గ్రామప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

నిఖా రోజు ఉచిత భోజనం సరఫరా

ఆదోని రూరల్,ఆగస్టు 9,ప్రభాతవార్త : ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ముస్లిం యువతులకు నిఖా రోజున ఖానీమొహల్లా యూత్ కమిటీ నాయకులు ముల్లా రఫీక్ ఆధ్వర్యంలో ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు జిల్లా మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ నథాడ్ ఇస్మాయిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెళ్లి చేసుకోనున్న యువతుల ఆధార్ కార్డు,ఫోటోతో పాటు ధరఖాస్తు ఫారంను తల్లిదండ్రులు పెళ్లికి మూడురోజుల ముందు ఇస్తే నిఖా రోజున దాదాపు 500మందికి చికెన్ బిర్యాన్‌ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కావున పేద ముస్లిం మైనార్టీ పిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే మోహరం పండుగ పురస్కరించుకుని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి,ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి,ముస్లిం మైనార్టీలు,మీడియా ప్రతినిధులకు మొహరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పండుగ ప్రశాంతగా జరిగేలా పర్యవేక్షించిన పోలీసులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నేడు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

పత్తికొండ,ఆగస్టు 9,ప్రభాతవార్త : పెండింగ్ బకాయిలకై రాష్ట్రవ్యాప్త నిరసనలలో భాగంగా నేడు ఎస్‌టియు ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఎస్‌టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి రామమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బలరాం అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రామమోహన్‌రెడ్డి,ఎస్‌టియు జిల్లా కన్వీనర్ సుంకన్నలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 13లక్షలమంది ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక పెన్షనర్ల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నేడు డిటిఓ ఎదుట నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చంద్రశేఖర్‌రెడ్డి, బీరప్ప, వెంకటరాముడు,హులెన్న,రాఘవేంద్ర,చంద్రశేఖర్, జగదీష్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పీర్లదేవుళ్ల ఊరేగింపులో తోపులాట

ఆదోని రూరల్,ఆగస్టు 9,ప్రభాతవార్త : మండల పరిధిలోని పాండవగల్లు గ్రామంలో మొహరం వేడుకల్లో వైసిపి-టిడిపి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పీర్లదేవుళ్ల ఊరేగింపు సమయంలో తోపులాటలో ఘర్షణ చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పెద్దతుంబళం పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని ఇరువురిని చెదరగొట్టారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

– రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి : చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి

చిప్పగిరి,ఆగస్టు 9,ప్రభాతవార్త : రక్తదానం ఒక ప్రాణాన్ని కాపాడుతుందని జడ్‌పిటిసి విరుపాక్షి అన్నారు. మంగళవారం ఉదయం మండలంలోని అంబేద్కర్ సర్కిల్ నందు రక్తదాన శిబిరానికి సంబంధిచిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ నెల 12న గుంతకల్లు పట్టణంలో రైల్వే గ్రౌండ్ నందు నిర్వహించే రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను జడ్‌పిటిసి విరుపాక్షి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలోకెల్లా రక్తదానం గొప్పదని పేర్కొన్నారు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 75సం॥లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గుంతకల్లు పట్టణంలోని రైల్వే గ్రౌండ్ నందు ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ఈ మెగా రక్తదాన శిబిరంలో ప్రతిఒక్కరు రక్తదానం చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్‌యాదవ్,లెజెండ్ బ్లడ్‌ఆర్గనైజేషన్ అధ్యక్షులు రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదపు అంచున కరెంట్‌పోల్

– భయాందోళనలో ప్రజలు

నంద్యాల విద్య, ఆగష్టు 9, ప్రభాతవార్త: అసలే వర్షాకాలం విద్యుత్ స్థంబాలకు కరెంటు తగిలితే ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది. విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంతో వ్యవహరించడంతో ఒకపోల్ ఒకసైడ్‌కు వంగి ప్రమాదానికి సమీపంలో ఉండడంతో ఆ ప్రాంత ప్రజలు భయాందోళన చెందుతున్నారు. నంద్యాల పట్టణ ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా ఓ హోటల్ ఎదురుగా రోడ్డుకు అడ్డంగా ఓ కరెంటు పోల్ ఉంది. ఆ కరెంట్ పోల్ ఒకపక్కకు వంగి ఏక్షణాన ఏమిజరుగునోనని ఆదారి వెంట పోయే ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే బస్టాండ్ ప్రాంతంతో ఒకసైడ్‌కు వంగి ప్రజలను భయాభ్రాంతులకు గురిచేయడం విశేషం. ఆ ప్రాంతంలో రోజుకు వందల సార్లు ఆర్టీసి బస్సులు సుదూర ప్రాంతాలకు ఈకరెంట్‌పోల్ స్థంభం పక్కనుంచే పోతున్నాయి. పొరపాటున బస్సు వెళ్లెసమయంలో గాలివాన భీభత్సానికి ఆ పోల్ బస్సుపై పడితే విద్యుత్‌షాక్ తగిలితే ఎంతమంది ప్రయాణికలు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోందదో విద్యుత్‌శాఖ అధికారులు గుర్తించాల్సి ఉంది. సంబంధిత అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని బస్టాండ్ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

స్పై కెమెరాలను నిషేధించాలి

కర్నూలు విద్య, ఆగష్టు 9, ప్రభాతవార్త: ఇల్లు, షాపింగ్‌మాల్స్, హోటట్ గదుల్లో రహస్యంగా స్పై కెమెరాలను అమర్చడం జరుగుతుందని దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్పై కెమెరాలను దేశవ్యాప ంగా నిషేధించాలని జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొత్తూరు సత్యనారాయణగుప్తా డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ స్పై కెమెరాల వల్ల మహిళల వ్యక్తిగత లక్షణాలను రికార్డు చేయడానికి కొత్త తెగులు వేగంగా వ్యాపిస్తుందని కొంతమంది స్పై కెమెరాలను అమర్చి మహిళలను మానసికంగా, శారీరకంగా వారిని హింసించినట్లే అని ఆయన తెలిపారు. భారతదేశంలో పలు ప్రాంతాల్లో పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదుఅవుతున్నాయని మహిళల గోప్యతకు భంగం కలిగించే స్పై కెమెరాల వినియోగాన్ని నియంత్రించేందుకు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అయా రా ష్ట్రాల్లో స్పై కెమెరాలను నిషేధించేవిధంగా చట్టాలు తీసుకురావాలన్నారు. జనతా ఫౌండేషన్ అధ్వర్యంలో దేశంలో అయా రా ష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు రాయబోతున్నామన్నారు. చెయ్యి, చెయ్యి కలిపితేనే ఉద్యమం బలపడుతుందని మహిళలకు రక్షణలేకుండా చేస్తున్న స్పైకెమెరాలను బజారులో అందుబాటులో లేకుండా చూడాలన్నారు.

ఘనంగా ముగిసిన మొహరము వేడుకలు

కోవెలకుంట్ల,అగస్టు 9,ప్రభాతవార్త : పట్టణంలోనాల్గు రోజుల పాటు జరిగిన ఉత్సవాలను ముగించుకుని మంగలవారము మొహరము కావడముతో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొహరము వేడుకల్లో బాగంగా చిన్న,పెద్ద బారము చావిడిల వద్ద మూడు రోజుల పాటు చిన్న సరిగేసు, మద్యసరిగేసు, పెద్దసరిగేసులు ముగియడముతో మంగళవారము పీర్లను పురవీదుల గుండా ఊరేగించారు. అలాగే సొదరదిన్నె పీరు కూడా కోవెలకుంట్ల చేరుకుని అక్కడ భక్తులకు దర్శనము ఇచ్చింది. అనంతరము వాటిని సాంప్రదాయ బద్దంగా స్థానిక జుర్రేరులో నిమజ్జము చేసి తిరిగి అయా చావిడిల్లో ఉంచారు.

వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆదోని ఎమ్మెల్యే సతీమణి

కర్నూలురూరల్, ఆగస్టు9, ప్రభాతవార్త: కర్నూలు మండలంలోని వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారిని ఆదోని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి సతీమణి వై.శైలజ శ్రావణమాసం సందర్భంగా వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణికి వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థానం చైర్మన్ బేతం కృష్ణుడు,వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థానం పూజారులు ఘనస్వాగతం పలికారు.అనంతరం ఎల్లమ్మ అమ్మవారికి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదనంతరం దేవస్థానం తరుపున చైర్మన్ బేతం కృష్ణుడు,పూజరులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణితోపాటు వారి సోదరుడు ఏ.శ్రీనివాసరెడ్డి,వారి శ్రీమతి ఏ.భారతిలు ఉన్నారు.

భూసేకరణ చట్టం కింద నష్టపరిహారం చెల్లించాలి

నంద్యాల హాస్పటల్, ఆగష్టు 9, ప్రభాతవార్తః 2013 భూసేకరణ చట్టం ప్రకారం పాణ్యం మండలం పిన్నాపురం గ్రామ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్‌కు సిపిఐ జిల్లా సమితి అధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, సహాయ కార్యదర్శి ఎస్ బాబాఫకృద్దిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కె శ్రీనివాసులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా పాణ్యం మండలం పిన్నాపురం గ్రామంలో రైతుల భూములకు నష్టపరిహారం చెల్లించాలి. గ్రీన్‌కో సంస్థకు 6 వేల ఎకరాల వ్యవసాయ భూమిని భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుండా పనులు ప్రారంభించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పన్ను నష్టపరిహారం చెల్లించాలని అందోళన నిర్వహించే వారిని పోలీసుల చేత భయాం భ్రాంతులకు గురిచేస్తున్నారని, గ్రామంలో పోలీస్‌పికెట్‌లు ఏర్పాటు చేశారన్నారు. పోలీసుల పికెట్‌ను వెంటనే తొలగించాలని కలెక్టర్ ఉన్నతస్థాయి కమిటీ ద్వారా పర్యవేక్షణ చేయాలని, గ్రామంలో ప్రశాంతవాతావరణం నెలకోల్పాలని లేనిపక్షంలో సిపిఐ పార్టీ అధ్వర్యంలో పెద్ద ఎత్తున కలెక్టర్ ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు రమేష్‌బాబు, శ్రీనివాసులు, సోమన్న, సుబ్బరాయుడు, హరిబాబు, సుబ్బయ్య, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదరి ్శ నాగరాముడు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ధనుంజయుడు, శ్రీనివాసులు తదితరులు పాల్గొనా న్నారు.

శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న కడప మేయర్

శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు09,ప్రభాతవార్త : శ్రీశైలం మల్లన్న సన్నిదిలో మంగళవారంనాడు కడప మేయర్ దంపతులు శ్రీశైలం మల్లన్న దర్శనార్థం వారు శ్రీశైలంకు చేరుకున్నారు.కాగా వారికి ఆలయ రాజగోపురం వద్ద వారికి ఆలయ ఈఓ ఎస్.లవన్న,అర్చకస్వాములు సంప్రదాయ బద్దంగా స్వాగతం పలికారు.తదుపరి ప్రముఖులు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకు న్నారు. అనంతరం అమ్మవారి అలయ ప్రాకారమండపంలో అర్చకస్వాములు, వేదపండిం తులు వేదమంత్రాలు వల్లించి తీర్థప్రసాదాలును అందించారు.తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న స్వామివార్ల శేషవస్త్రలతో సత్కరించి లడ్డూప్రసాదాలు అందజేసారు.

కుమార స్వామికి విశేష అభిషేకం

శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు09,ప్రభాతవార్త : శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కొసం షష్టిని పురస్కరించుకొని దేవస్థానం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడింది.ఈ పూజ కార్యక్రమంలో ఏపి ఆటవిశాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి,ఈఓ లవన్న లు పాల్గొన్నారు.కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కలా ్యణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ,వ్యాపార,వ్యవహరాలలో అటుపోట్లు తోలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారా రోగ్యాలు, అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

ఘనంగా మొహరం పర్వదిన వేడుకలు

మంత్రాలయం,ఆగస్టు 9,ప్రభాతవార్త: మంత్రాలయం మండలంలో ముస్లిం సోదరుల పవిత్ర పర్వదినమైన మొహరం పర్వదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.కులమతాలకు అతీతంగా జరుపు కునే మొహరం వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.మండలంలోని ఆయా గ్రామాల్లోని పీర్ల చావిడిలో కొలువైన పీర్ల దేవుళ్ళను పది రోజులుగా నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పీర్ల దేవుళ్లను భాజాభజంత్రీల మధ్య భక్తుల కోలాహలం,తప్పెట్ల ఊరేగింపుతో తుంగభద్ర నది వరకు వెళ్ళి నిమజ్జనం చేశారు.అదేవిధంగా మండల పరిధిలోని మాధవరం,వగరూరు, మాలపల్లి,సూగూరు తదితర గ్రామాల్లో మొహరం వేడుకలు ఘనంగా జరిగాయి.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ వేణుగోపాల్‌రాజు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

“ ఘనంగా పెద్దసరిగేసు వేడుకలు.. ”

– గ్రామ పుర వీధుల్లో ఊరేగిన పీర్లస్వాములు

కొలిమిగుండ్ల, ఆగష్టు 9, ప్రభాతవార్త : మండలకేంద్రమైన కొలిమిగుండ్ల మరికొన్ని గ్రామాల్లో మొహరం వేడుకల్లో బాగంగా సోమవారం అర్ధరాత్రి నుండి పెద్ద సరిగేసు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల కపడాలు, దీపాలతో అలంకరించిన పీర్లస్వాములను గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. పీర్ల స్వాములను ప్రత్యేక డప్పు వాయిద్యాల మధ్య గ్రామంలో ఊరేగించగా, భక్తులు చక్కెర చదివింపులు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మరోవైపు మండలంలోని మీర్జాపురం, గొర్విమానుపల్లె, తిమ్మనాయినిపేట, కనకాద్రిపల్లె తదితర గ్రామాల్లో పీర్ల నిమజ్జన వేడుకల్లో బాగంగా పీర్ల స్వాములను ఊరేగించారు. అనంతరం గ్రామ శివారుల్లోని బావులు, ఏటి వద్దకు తీసుకవెళ్లి పీర్ల స్వాములను తీసివేశారు. తీసుకవచ్చి పెట్టెల్లో భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో అయా గ్రామాలకు చెందిన పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేలకూలిన దశాబ్దాల కాలం నాటి వేప చెట్టు

జూపాడుబంగ్లా, ఆగస్టు 9 ప్రభాతవార్త : జూపాడుబంగ్లా మండలంలోని పి లింగాపురం గ్రామంలో 10 దశాబ్దాల కాలం నాటి సుంకులమ్మ కట్ట వేప చెట్టు ఆదివారం రాత్రి వీచిన ఈదుర గాలుల,భారీ వర్షానికి నేలకూలింది. నిత్యం జనం తిరిగే పాత్రంలో చెట్టు కూలడం, ఆ సమయంలో జనసంచారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గ్రామ పంచాయితీ అధికారులు స్పందించి కూలీన వేప చెట్టును తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మానవ సేవతో ఆత్మ సంతృప్తి..

– అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు ప్లేట్‌లు, గ్లాసులు విరాళం..

కోసిగి, ఆగస్టు 9, ప్రభాతవార్త : పూజ్యశ్రీ అభినవ శివపుత్ర మహాస్వాముల ఆశీర్వాదంతో కోసిగిలోని శ్రీ సిద్దారుఢా మఠంకు చెందిన భక్త బృందం 8, 15 అంగన్‌వాడీ కేంద్రాలలోని చిన్న పిల్లలకు, బాలింతలకు, గర్భిణుకు స్టీల్ ప్లేట్‌లు, తాగడానికి గ్లాసులను పంపిణి చేసారు.. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గురుశేఖరమ్మ ఆధ్వర్యంలో అంగన్‌శాడీ కేంద్రాలకు మఠం భక్త బృందం సభ్యులు వెళ్లి ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.. ఈ సందర్భంగా సిద్దారుఢా మఠం భక్తులు మాట్లాడుతూ పరమ పూజ్యశ్రీ అభినవ శివపుత్ర మహాస్వాములు శివైక్యమై నేటికి సంవత్సరం అవుతున్న సందర్భంగా వారిని స్మరించుకుంటూ తమ మఠం తరుపున చిన్నపిల్లలకు సేవా చేయాలనే ధృఢ సంకల్పంతో ఈ చిన్న సహాయం అందించడం జరిగిందన్నారు.. రోజు తమ మఠం నందు మహాస్వాముల వారి ప్రసంగాలు, భక్తి గీతాలుంటాయని, స్వామివారిని తరించి కృపకు పాత్రులు కావాలని కోరారు.. ఈ కార్యక్రమంలో అంగన్‌శాడీ టీచర్లు లూసమ్మ, వరలక్ష్మి, దేవి, భీమలింగమ్మ, మఠం సభ్యులు ముకుంద కృష్ణమూర్తి, కాంట్రాక్టర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా మొహర్రం వేడుకలు..

కోసిగి, ఆగస్టు 9, ప్రభాతవార్త : మతాలకతీతంగా పలు గ్రామాల్లో జరుపు కుంటున్న మొహర్రం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గత వారం రోజులుగా ఆయా గ్రామాల్లో పీర్ల చావిడీల ముందు కూర్చోబెట్టిన పీర్లను ఊరేగించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉదయం నుండే పీర్ల దేవుళ్లను అలంకరించి గ్రామాల్లో పురవీదుల గుండా ఊరేగింపు గావించారు... అ ంతకు ముందుగా పీర్ల చావిళ్ల ముందు కోలాహ లంగా అగ్నిగుండం రాజేసి దాని ముందు అల్లాయ్, బలాయ్ గ్రామస్తులు అత్యంత ఉత్సహంగా నిర్వహించారు. సాయంత్రం గ్రామాల్లో నుండి ఊరి బయటకు తీసుకొచ్చి పవిత్ర జలంలో మునగడంతో పీర్ల పండుగ ముగించారు. ఈ సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసేకోకుండా సిఐ ఎరిసావలి నేతృత్వంలో ఎస్ఐ రాజారెడ్డి పోలీసు బందోబస్తును నిర్వహించారు.

గుట్కా పాకెట్లు స్వాధీనం

మంత్రాలయం,ఆగస్టు 9,ప్రభాతవార్త:

నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో నిషేధిత కర్ణాటక గుట్కా పాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వేణుగోపాల్‌రాజు మంగళవారం విలేకరులకు తెలిపారు.వివారాల మేరకు మంత్రాలయం రామచంద్రనగర్‌కు చెందిన లక్ష్మినారాయణశెట్టి,సున్నం రాఘవేంద్ర,రాఘవేంద్రపురంకు చెందిన వడ్డే ఈరన్న,రచ్చుమర్రి గ్రామానికి చెందిన జంగం రవికుమార్‌లు వారి దుకాణాలలో ఈ గుట్కాలను విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు తనిఖీ చేయడం జరిగిందన్నారు.వీరివద్ద నుండి సుమారు రూ.4200 విలువచేసే గుట్కా పాకెట్లను పట్టుకున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.కేసు నమోదు చేసి దర్యాప్పు చేస్తున్నట్లు చెప్పారు.

ప్రశాంతంగా ముగిసిన మొహరం వేడుకలు

దేవనకొండ,ఆగస్టు 9, ప్రభాతవార్త : మండల కేంద్రమైన దేవనకొండతో పాటు తెర్నేకల్, కప్పట్రాళ్ల,నేలతలమర్రి, గుండ్లకొండ,నల్లచెలిమిల,పొట్లపాడు,కుంకనూరు,జిల్లేడు బుడకల,కె వెంకటాపురం తదితర గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాల్లో మొహరం వేడుకలు భక్తజనసంద్రోహంతో ప్రశాంతంగా ముగిశాయి. దేవనకొండలో ఇమామ్ కాశీం,ఉసేన్‌సాబ్‌ల స్వాముల

ఘనంగా 'హర్‌గర్‌తిరంగా'....

మాట్లాడుతున్న కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బాలస్వామి

ఆదోనీలీగల్, ఆగస్టు09, ప్రభాతవార్త ; పట్టణంలోని ఆర్ట్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సోమవారం 'హర్‌గర్ తిరంగా' కార్యక్రమం జరిగింది. ఈ మేరకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జాతీయ పతకాలతో హాజరయ్యారు. ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగరవేసి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే మనం అనుభిస్తున్న స్వాతంత్ర్యం ఎంతో మంది ప్రాణదానం వల్ల వచ్చిందని, కులమతాలు, జాతి అహంకారాలు వదిలి మనమంతా భారతీయులమనే నినాదంతో ముందుకు సాగాలని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బాలస్వామి పిలుపునిచ్చారు. అలాగే వాలంటీర్లు ఉషారాణి జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య గురించి గత 500 సంవత్సరాల్లో చోళుల సామ్రాజ్యం మొదలుకొని జరిగిన మార్పుల గురించి పవర్‌పాయింట్ ప్రదర్శన ఆకర్షణీయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అయ్యప్ప, రామక్రిష్ణ, ఎర్రిస్వామి, ఎన్ఎస్ఎస్ అధికారులు జొనాథన్, వెంకటరామిరెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పీర్లదేవుళ్ల నిమజ్జనం

నిమజ్జనానికి ఊరేగింపుగా వెళ్తున్న పీర్లదేవుళ్లు

హొళగుంద,ఆగస్టు 9,ప్రభాతవార్త : మండల కేంద్రమైన హొళగుందతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గత మూడురోజుల నుండి పీర్ల చావళ్లలో కొలువైన పీర్ల దేవుళ్లకు నిమజ్జన కార్యక్రమం మంగళవారం సాయంత్రం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని ఎల్లార్తి,నెరణికి,కోగిల తోట,వందవాగిలి, గజ్జహళ్లి,లింగంపల్లి,పెద్దగోనెహాలు,ఇంగళదహాలు తదితర ప్రాంతాల్లో కులమతాలకు అతీతంగా పీర్ల దేవుళ్లకు పూలదత్తీలు ,ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. అలాగే చక్కెర చదివింపులు చేశారు. విచిత్ర వేషాధారణలతో తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. రాత్రి పీర్లదేవుళ్ల సవారిలో భక్తులు అగ్నిగుండంలో నిప్పులపై నడిచి భక్తిని చాటుకున్నారు. యువకులు పెద్దసెరిగేసు,చిన్న సెరిగేసు వేడుకల్లో భాగంగా పీర్ల చావడిలకు రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. మొహరం వేడుకల సందర్భంగా ఆలూరు సిఐ ఈశ్వరయ్య ఆదేశాల మేరకు ఎస్ఐ అబ్దుల్ జహీర్ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఘనంగా ముగిసిన మొహర్రం వేడుకలు

కౌతాళం, ఆగస్టు09, ప్రభాతవార్త ; మొహర్రం నెలలో హజ్రత్ అలీ (రజియాల్లాహు అన్హు) నలబై హిజ్రీ శకం రమజాన్ నెలలో 21వ తేదీన షహీద్ చేయబడ్డారు. ఆ తర్వాత ముఆవియా (రజియల్లాహు అన్హు) గారు హజ్రత్ హసన్(రజియల్లాహు అన్హు) అంగీకారంతో ఏకగ్రీవంఆ ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు. ఆ తర్వాత హజ్రత్ హసన్ (రజియాల్లాహు అన్హు) గారు ద్రోహాల కుట్రలో భాగంగా విషయంతో కూడిన భోజనం తిని షహాదత్ మరణాన్ని పొందారు. ఆ తర్వాత హజ్రత్ ము ఆవియా (రజియల్లాహు అన్హు) గారు అరవై హిజ్రీ శకంలో మరణించారు. ఆయన మరణించే ముందు తమ కుమారుడైన 'యజీద్'ను ఖలీఫాగా నియమించారు. యజీద్ గునహీనుడైన ఒక రాజు అని చరిత్ర చెబుతుంది. అందుఏత కూఫా ప్రజలు యుజీద్‌కు బదులుగా హజ్రత్ హుసైన్ (రజియల్లాహు అన్హు) గారిని ఖలీఫాగా నియమించడానికి ప్రయత్నాలు చేశారు. మరియు కూఫాలో ఉన్న కొంతమంది ప్రజలు హజ్రత్ హుసైన్ (రజియల్లాహు అన్హు)ను ఖలీఫాగా ఎన్నుకుంటామని అనేక విధాలుగా ఆహ్వానించారు. అందువల్ల హజ్రత్‌హుసైన్ (రజియల్లాహు అన్హు) మరియు ఆయన కుటుంబీకులు మరిఉ అనుచరులతో కలిసి కూఫాకు చేరుకున్నారు. ఆయన కూఫా చేరుకున్న తర్వాత హజ్రత్ హుసైన్ (రజియాల్లాహు అన్హు) ఆరికి కూఫా ప్రజలు ద్రోహం చేశారు. ఆయనకు ఎలాంటి సహాయం చేయలేదు. మరియు యజీద్ తన ఖిలాఫత్ పదవిని వదులుకోవడం ఇష్టం లేని కారణంగా, హజ్రత్ హుసైన్ మరియు వారితో వచ్చిన వారిని బంధీలుగా తమ వద్దకు తీసుకురావాల్సిందిగా తన సౌన్యాన్ని ఆజ్ఞాపించాడు. తర్వాత యజీద్ సైన్యం హజ్రత్ హుసైన్ (రజియల్లాహు అన్హు) మరియు వారి కుటుంబీకులను సులభంగా బంధీలుగా చేసుకున్నారు. యజీద్ ఆజ్ఞ మేరకు హజ్రత్ హుసైన్ (రజియల్లాహు అన్హు) గారిని యజీద్‌కు అప్పగించకుండా ఆ సైన్యం వారందరినీ ఘోరాతి ఘోరంగా చంపివేశారు.

61వ హిజ్రి శకం మొహర్రం నెలలో 10వ తేదీన (ఆషూరా) ప్రవక్త ముహ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మనవడు హజ్రత్ హుసైన్ (రజియల్లాహు అన్హు) మరియు వారి అక్కాచెల్లెళ్లను అన్నదమ్ముళ్లను, అన్న హసన్ గారి భార్య బిడ్డలను, జాఫర్ మరియు అఖీల్ భార్యబిడ్డలను మరియు అనేక కూఫా ప్రజలను చంపడం జరిగింది. హజ్రత్ హుసైన్ (రజియల్లాహు అన్హు) గారు పురాత్ అనే సముద్రం

మొహర్రం వేడుకల్లో పీర్ల దేవుళ్లను ఊరేగిస్తున్న దృశ్యం

ఒడ్డున కర్బలా మైదానంలో చంపబడ్డారు. వారి భౌతికకాయాన్ని కర్బలా మైదానంలోనే ఖననం చేశారు. ఆయన మొండాన్ని అబ్దుల్లాహ్ బిన్ జియాద్ వద్దకు తీసుకువచ్చారు. అలా జరగకూడని ఒక దురదృష్టకరమైన సంఘటన కర్బలాలో జరిగింది. మరియు హజ్రత్ హుసైన్ (రజియల్లాహు అన్హు) షహాదత్ అనే పుణ్యపరమైన మరణాన్ని పొందారు.హజ్రత్ హుసైన్ (రజియల్లాహు అన్హు) గారిని చంపినవారు లేక వారిని చంపుటకై ప్రోత్సహించినవారు సంతోషించారు. కానీ అలాంటి వారిని అల్లాహ్ హీనమైన స్థితికి నెట్టివేశాడు. వారు కూడా భయంకరమైన మరణాన్ని పొందారు.

– మండలంలో ప్రశాంతంగా ముగిసిన మొహర్రం వేడుకలు

మండలకేంద్రమైన కౌతాళంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో కొలువుదీరిన పీర్ల దేవుళ్లకు మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక ఫాతేహాల్ నిర్వహించారు. పది రోజులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ఫాతేహాల్, షర్బట్, రోటీలను నైవేద్యం సమర్పించారు. ముస్లీంలు అత్యంత భక్తిశ్రద్ధలతో చేసుకునే పండగ మొహర్రం ఒకటి, పది రోజులు పాటు జరిపే ఈ పండగ సందర్భంగా ఇస్లాంకు సంబంధించిన ప్రవచనాలు మొహ్మద్‌ప్రవక్త బోధనలు వినిపిస్తాయి. మొహర్రం నెల పదో రోజున పీర్లను ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ సమయంలో పెద్ద ఎత్తున హజ్రత్ ఇమాం హసేన్ ను అసైన్ హుసేన్, అక్బర్ అలీ మరియు పీర్ల దేవుళ్ల గుర్తుగా ఊరేగించి తమ సంతాపం ప్రకటిస్తారు. మొహర్రం వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. భారీగా ముస్లీం సోదరులు, హిందూ సోదరులు వేడుకల్లో పాల్గొన్నారు.

మంత్రికి చిప్పగిరి సర్పంచ్ వినతిపత్రం అందజేత

చిప్పగిరి,ఆగస్టు 9,ప్రభాతవార్త : మొహరం పండుగ పురస్కరించుకుని స్వగ్రామం గుమ్మనూరుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం వచ్చిన సందర్భంగా మంగళవారం చిప్పగిరి సర్పంచ్ గోవిందురాజులు మర్యాదపూర్వకంగా కలిసి తమ వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిప్పగిరిలో 3,4,5తరగతులు జడ్‌పిహెచ్ ఉన్న పాఠశాలలో విలీనం చేయడాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు కూడ వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. రెండోవార్డు కొండగిరి విద్యార్థులకు దాదాపు రెండుమూడు కి.మీలు అవుతుందని పుస్తకాల బరువుతో వెళ్లమని పాఠశాల అయినా మానుకుంటామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ విషయం

మంత్రి జయరాంకు వినతిపత్రం అందచేస్తున్న సర్పంచ్

మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన మంత్రి జయరాం సంబంధిత అధికారులతో మాట్లాడి విలీనం కాకుండ చేస్తామన్నారు. దీంతో మంత్రి జయరాంకు సర్పంచ్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వినర్ గుమ్మనూరు నారాయణ పాల్గొన్నారు.

వెల్దుర్తిలో ఘనంగా మొహర్రం వేడుకలు

వెల్దుర్తి,ఆగస్టు9,ప్రభాతవార్త : వెల్దుర్తి మండలంలో మంగళవారం మొహర్రం వేడుకలు ముగిశాయి.కులమతాలకు అతీతంగా జరుపుకొనే పండుగల్లో ఈ పండుగ ఒకటి.చిన్నారులను మొదలుకొని యువకులు,వృద్ధులు సైతం తమ తమ గ్రామాల్లోని పీర్లచావిడిలకు వెళ్లి భక్తిశ్రద్ధలతో పీర్ల స్వాములకు ప్రత్యేక పూజలు చేశారు.తమ మొక్కులను తీర్చుకున్నారు.ఈ సందర్భంగా చాలాచోట్ల అన్నదానం ఏర్పాటుచేశారు.చిన్నసరిగత్తు, మద్యసరిగెత్తు,పెద్దసరిగెత్తుతో ఈ వేడుకలు పూర్తిగా ముగిశాయి.మండలంలోని నార్లాపురం,వెల్దుర్తి, రామళ్లకోట,పుల్లగుమ్మి,బోగోలు,గోవర్ధనగిరి, క్రిష్ణాపురం,కలుగోట్ల, ఎస్.బోయినపల్లి,బుక్కాపురం తదితర గ్రామాల్లో పీర్లస్వాములను భక్తులు భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు.ఈ ఊరేగింపు ముందు యువత చిందులు తొక్కారు.పీర్లను ఏటికి తీసుకుపోవడంతో మొహర్రం పండుగ వేడుకలు పూర్తయ్యాయి.పీర్లచావిడిల నిర్వాహకులు అల్లాహ్‌ను స్మరిస్తూ దారివెంట భక్తిపాటలు పాడారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సమ ధర్మంతో కూడిన త్యాగమే మొహర్రం అన్నారు.ఖర్బలా మైదానంలో మహమ్మద్ ప్రవక్త మనుమడు ఇమాం హుస్సేన్ నమాజ్ చదివే సమయంలో శత్రువులు వెన్నుపోటుతో సంహరించారు.దీంతో మొహర్రం నెల 10 రోజులు విషాద దినాలుగా ముస్లింలు పాటిస్తారన్నారు.ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెల్దుర్తి సిఐ యుగంధర్ పర్యవేక్షణలో ఎస్సై రాంమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు ఏర్పాటుచేశారు.

పీర్లస్వాములను ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

మారెమ్మ గుడి నిర్మాణమునకు దాతల విరాళం

కోవెలకుంట్ల ,ఆగస్టు 9,ప్రభాతవార్త : పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న మారెమ్మ గుడి దాతలు విరి విరిగా విరాళాలు అందిస్తున్నారు. అందులో బాగంగా మంగలవారము స్థానిక ఉపసర్పంచు పారిశ్రామికవేత్త జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి రూ 35000, అలాగే ఉపాధ్యాయుడు దాదు వరప్రసాదరెడ్డి రూ 10000లను అలయక మిటి సభ్యులకు అందించారు.ఈకార్యక్రమంలో ఎపి యన్‌జిఓ సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యాక్షులు గువ్వలరామకృష్ణారెడ్డి, మాజీ యంపిటిసి చిట్టి(వెంకటేశ్వర్లు) తదితరులు పాల్గొన్నారు.

నగదును అందిస్తున్న వరప్రసాదరెడ్డి,జిసిఆర్ సూర్యనారాయణరెడ్డిలు

ఈపంట నమోదుతోనే రైతులకు ప్రయోజనం

నంద్యాల రూరల్, ఆగష్టు 9, ప్రభాతవార్తః రైతులు తాము సాగుచేసుకుంటున్న పంటను ఈపంటలో నమోదుచేసుకుంటే ఎంతో ప్రయోజనమని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు అన్నారు. మంగళవారం పలు గ్రామాలలో రైతులకు ఈపంటపై అవగాహన కలిస్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 228606 హెక్టారల విస్తరణ ఉండగా ఇప్పటికి వరకు 131206 హెక్టార్లు వివిధ రకాల పంటలు వేయబడ్డాయన్నారు. ఈసంవత్సరం పంటల నమోదుకార్యక్రమం అజమాయిషికింద రెవిన్యూ, వ్యవసాయ శాఖ కలిపి పంటలు నమోదుచేయపడుతుందన్నారు. గ్రామస్థాయిలో గ్రామ రెవిన్యూ సహాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ సర్వేయరు కలిసి పంటలు నమోదుచేస్తారన్నారు. రెవిన్యూడివిజన్ స్థాయిలో ఆర్డీఓ, సహాయ వ్యవసాయ సంచాలకులు పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. ప్రతిరైతు ఈపంటలో తమపేరును చేర్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వైయస్ఆర్ సున్నావడ్డీ, వైయస్ఆర్ ఉచిత భీమా, రైతులు పండించిన పంటలకు ఎంఎస్‌పి ధరకు కొనుగోలుచేయడం తదితర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. పిఎం కిసాన్ ఈకెవైసి చేయించుకునేందుకు రైతులకు ఈనెల 15 వరకు గడువుపెంచడం జరిగిందని తెలిపారు. రైతులు తప్పనిసరిగా ఈకెవైసి చెప్పించుకుంటేనే పిఎంకిసాన్ నగదు జమ అవుతుందన్నారు.

పంటలను పరిశీలిస్తున్న దృశ్యం

షాసందులో - ఘనంగా మెహరం వేడుకలు

ఊరేగింపుగా నిమజ్జనానికి బయలుదేరిన పీర్లు

ఓర్వకల్లు, ఆగష్టు 9, ప్రభాతవార్తః హిందూ ముస్లీంలు మతసామరస్యానికి ప్రతీకగా జరుపుకునే మెహరం పండుగను మండలంలోని ఉశేనాపురం, ఓర్వకల్లు, గుట్టపాడు, ఉప్పలపాడు, ఉయ్యలవాడ తదితర గ్రామాల్లో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పీర్లచావిడిలో కొలువైన పీర్లు ఐదురోజుల పాటు ప్రతేక పూజలందుకొని మంగళవారం సాయంత్రం ఊరేగింపుగా నిమజ్జనానికి బయలుదేరాయి. సోమవారం రాత్రి పెద్దసరిగెత్తును పురస్కరించుకొని అయా గ్రామాలలో పీర్లచావిడి ఎదుట తవ్విన అలాయి గుంతచుట్టు భక్తులు చిందులు తొక్కారు. మంగళవారం తెల్లవారుజాము నుంచి పీర్లదేవుళ్ళను గ్రామవీధి గుండా ఊరేగించారు. వివిధ రకాల వేషధారణలు అందరిని అలరించాయి. పీర్ల దేవుళ్ళకు భక్తులు చక్కెర, పప్పులు, బొరుగులు, బెల్లం తదితర ప్రసాదాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ మల్లిఖార్జున భారీబందోబస్తు ఏర్పాటు చేశారు.

చిన్నారులకు జానపద, దేశభక్తి పాటల పోటీలు

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

నంద్యాల విద్య, ఆగష్టు 9, ప్రభాతవార్తః కళారాధన నంద్యాల అధ్వర్యంలో నంద్యాల లయన్స్‌క్లబ్, ఐఎంఎ రోటరీ క్లబ్ నిర్వహణలో చిన్నారులకు జానపద, దేశభక్తి, సాధారణ శాస్త్రీయ విభాగాలలో గాన పాటల పోటీలను ప్రధాన కార్యదర్శి డా.రవికృష్ణ, ఎస్ఆర్ఎస్ ప్రసాద్, కూర ప్రసాద్, పత్తి రంగనాథ్, డిపిసి శర్మ, మున్నా, రామచంద్రల అధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. దేశస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా వివేకానంద అడిటోరియంలో మంగళవారం చిన్నారులకు ఆటల పోటీలు జరిపారు. సబ్‌జూనియర్, జూనియర్ విభాగాల్లో శాస్త్రీయ, జానపద, సాధారణ, దేశభక్తి విభాగాల్లో సోలో మరియు బృందగాన పోటీలు నిర్వహించారు. బాలలందరు తమగానంతో అహుతులను విశేషంగా అకట్టుకున్నారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా లక్ష్మీ కళ్యాణి, శివకుమార్‌లు వ్యవహరించారు. ఈసందర్భంగా పాటల పోటీల్లో గెలుపొందిన బాలలకు నిర్వాహకులు, న్యాయనిర్ణేతలు బహుమతులు అందజేశారు. బుధవారం హిందీలో జూనియర్స్‌కు కథచెబుతా వింటార శీర్షిక, స్టోరీ టెలి ంగ్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా 32వ అవిర్భావ దినోత్సవం

కర్నూలు విద్య, ఆగష్టు 9, ప్రభాతవార్తః ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ 32వ అవిర్భావదినోత్సవ కార్యక్రమాన్ని నగరంలోని బి క్యాంపు అవరణలో (ఐసా) జెండా అవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు విచ్చేసి జెండా అవిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐఎస్ఏ 1990 ఆగష్టు 9వ తేదిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలహాబాద్ నగరంలో ప్రారంభమైన అల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ విద్యా ప్రగతి ప్రజాస్వామ్యం అనే లక్ష్యాలతో చదువుకోసం పోరాడు సమాజ ప్రగతి కోసం చదువు అనే నినాదంతో ఆ శాస్త్రీయ కాషాయకరణ భావజాలంతో భావితరాలను బానిసలుగా మార్చే ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేస్తున్న విద్యార్థి సంఘం అల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్. ప్రజాస్వామ్యంలో అందరికి విద్య,వైద్య ఉపాధి కల్పించాలని దేశవనరులు సంపాదన సమానంగా పంపిణి చేసి ప్రతి ఆర్థిక సమానతలను తొలగించి ఒక చక్కని మానవ సమాజం నిర్మించాలంటే ఉన్నత శాస్త్రీయ విద్య అవసరమని, నేటి పాలకులు విద్యార్థి రంగాన్ని నిర్వర్యం చేస్తు నిధులు కేటాయించకుండా భ్రష్టు పట్టిస్తున్నారని దీనికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాటం చేయాలన్నారు. జాతీయ నూతన విద్యావిధానం తీసుకువచ్చి ప్రభుత్వ విద్యను విద్యార్థులకు దూరం చేస్తూ కార్పొరేట్, ప్రైవేట్ విద్యను ప్రొత్సహిస్తున్నారన్నారు. జిఓ నం.77 తీసుకువచ్చి పిజి చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వం గాలికి వదిలేసి ప్రభుత్వం చోద్యం చుస్తుందన్నారు. పిజి చదువుతున్న విద్యార్థుల సంఖ్య 70 శాతం తగ్గిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి విద్యను సర్వనాశనం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కర్నూలు కార్యదర్శి ఎస్ నాగార్జున, సహాయ కార్యదర్శి పెద్దయ్య, నగర నాయకులు ప్రదీప్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జెండా అవిష్కరణ చేస్తున్న ఏఐఎస్ఏ నాయకులు

వైభవంగా మొహరం వేడుకలు

మద్దికెర,ఆగస్టు 9,ప్రభాతవార్త : మండలంలో హిందూ,ముస్లింలు ఐక్యమత్యంగా జరుపుకునే మొహరం వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. మద్దికెర,ఎం అగ్రహారం,పెరవలి,యడవలి గ్రామాల్లో వివిధ చావడిలలో కొలువు ఉంచిన పీర్లను మంగళవారం తెల్లవారుజామున ఊరేగింపు నిర్వహించారు. ఇందులో భాగంగా పాడిపంటలు,విద్య,వైద్యం,తదితర భవిష్యవాణిని భక్తులకు వినిపించారు. మద్దికెరలోని పత్తికొండ పీర్లను దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. యడవలిలోని హసేన్,హుసేన్,లాల్‌స్వామి,బర్ది స్వామితో పాటు పలు స్వాములను ఊరేగింపు నిర్వహించారు. పెరవలిలో అలీఅక్బర్,అల్లా అక్బర్ స్వాముల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఉదయం తిరిగి పీర్లను యధాస్థితిలో ఉంచి మరోసారి సాయంత్రం గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించి భక్తులకు చివరి దర్శనం కల్పించారు. గ్రామశివారులలో పీర్ల స్వాములను జలధి చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పోలీసులు గస్తీ చేపట్టారు. ఘనంగా పెద్ద సెరిగేసు వేడుకలు :- మండల పరిధిలోని హంప, బొమ్మనవల్లి గ్రామాల్లో మంగళవారం పెద్దసెరిగేసు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు పెద్దఎత్తున తరలివచ్చి చక్కెర చదివింపులు,వెండి కానుకలు సమర్పించారు. బుధవారం జలధి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

పీర్ల ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

వరద భాదితులకు సహాయం

దేవనకొండ,ఆగస్టు 9,ప్రభాతవార్త : మండలంలోని తెర్నేకల్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో మంగళవారం స్థానిక గ్రామంలోని వరద భాదితులకు సహాయం అందించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎల్లమ్మపేట, వడ్డేగిరి ప్రాంతాల్లోని ఇళ్లలోకి భారీగా నీరు చేరింది. దీంతో తీవ్రంగా నష్టపోయారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో రాజశేఖర్,వెంకటరాముడు,సుధాకర్,అనిల్,సురేష్,వెంకప్ప, మోహన్,సేసు తదితరులు 25కేజీల బియ్యం,రెండు కేజీల బ్యాళ్లు,రెండు కేజీల నూనె,2కేజీల బెల్లం ఇతర వస్తువులను దాదాపు 80మందికి అందచేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం విరాళాలతో ఈ సాయం అందిస్తున్నామని ఉద్యోగస్తులు తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూడ గ్రామంలో ఎలాంటి సంఘటనలు ఏర్పడినా ఇలాగే తమ సహాయ,సహకారాలు అందిస్తామని తెలియజేశారు. దీంతో గ్రామస్తులు ప్రభుత్వ ఉద్యోగులను అభినందించారు. గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొస్తున్న ఉద్యోగస్తులను గ్రామస్తులు మెచ్చుకుని వారి సేవలను కొనియాడారు.

భాదితులకు సహాయం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

తంగరడోనలో ముగిసిన దశమి ఉత్సవాలు

పల్లకిలో ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు

ఆస్పరి,ఆగస్టు 9,ప్రభాతవార్త : మండల పరిధిలోని తంగరడోనలో కొలువుదీరిన శ్రీ చింతలముని,నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలు మూడురోజుల అత్యంత వైభవంగా జరిగి మంగళవారంతో ముగిశాయి. ఉదయం స్వామి వారి ఆలయాల్లో ఆలయ ధర్మకర్త పార్వతి ఆద్వర్యంలో ఆలయ నిర్వాహకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. చింతలముని,నల్లారెడ్డి స్వాములకు అభిషేకాలు,ఆకులపూజలు నిర్వహించి సాయంత్రం ఆరాధనోత్సవం సందర్భంగా చింతలముని,నల్లారెడ్డి స్వాములకు ఇచ్చిన పశువులను బలిదానం సమర్పించారు. మూడురోజుల పాటు జరిగిన ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. దశబ్దాల కింద ఇచ్చిన మాట ప్రకారం రాక్షసులకు రాత్రివేళలో పశువులను బలిదానం చేశారు. దీంతో దశమి ఉత్సవాలు ముగిశాయి. ఈ దశమి ఉత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఆస్పరి ఎస్ఐ వరప్రసాద్ ఆద్వర్యంలో పోలీస్‌బందోబస్తు నిర్వహించారు. రాత్రి ఆలయంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకరమ్మ,జడ్‌పిటిసి నరసప్ప,గ్రామపెద్దలు సీతారామిరెడ్డి,వెంకన్న,పులికొండ రంగన్న,మాబూసాబ్,మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి,రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు పగిడ్యాలలో అజాదిక అమృతమహోత్సవంపై భారీ ర్యాలీ

పగిడ్యాల, ఆగస్టు 9, ప్రభాతవార్త : మండల కేంద్రమైన పగిడ్యాలలో బుధవారం వైకెపి అధ్వర్యంలో అజాదిక అమృతమహోత్సవంపై భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి సుభాన్, ఎపిఎం శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 75యేళ్ల స్వర్ణోత్సవాల్లో భాగంగా దేశభక్తి, జాతీయభావం, దేశసమైఖ్యతను చాటిచెప్పేందుకు ప్రజల్లో అవగాహన కల్గించేందుకు గాను పురువీధుల గుండా భారీ ర్యాలీ, బస్టాందులో మానవహారం చేపట్టడం జరుగుతుందన్నారు. కావున. జెడ్పీటిసి, ఎంపిపి, ఎంపిటీసిలు, సర్పంచ్‌లు, స్థానిక ప్రతినిధులు, అయాశాఖల అధికారులు, సిబ్బంది హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మఖ్యంగా ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలనీ మండల విద్యాధికారి సుభాన్, ఎపిఎం శ్రీనివాసులు కోరారు.

విద్యుత్ చట్ట సవరణ బిల్లును ఉపసంహ్మరించుకోవాలి

నందికొట్కూరు,ఆగష్టు 9,ప్రభాతవార్తః కేంద్ర ప్రభుత్వం విధ్యుత్ చట్ట సవరణ బిల్లును వెంటనే ఉపసంహ్మరించుకోవాలని సి.పి.యం.నాయకులు డిమాండ్ చేశారు. మంగవారం పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద ధర్నా చేసి బిల్లుల పత్రాలను ధగ్ధం చేశారు. అనంతరం కె.బాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేశ్వరరావు మాట్లాడుతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రతి పక్షాల ఆంధోళన మధ్య విధ్యుత్ చట్ట సవరణ బిల్లును తీసుకురావడం జరిగిందని వారుమ ఆరోపించారు. రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో దాదాపు 18 నెలలు ఆంధోళన చేసిఇన సంధర్భంగా విధ్యుత్ చట్ట సవరణ బిల్లు ఉపసంహ్మరించుకుంటామని హామీ ఇచ్చిన ప్రధాని మోడీ ఇచ్చిన హామీని తుంగలో తొక్కి విధ్యుత్ రంగాన్ని ప్రైవేట్ రంగానికి అప్ప చెప్పడం వల్ల రాష్ట్ర హాక్కులను కాలరాయడంతో పాటు రైతులకు, దళితులకు, చేనేత కార్మికులకు ఉచితంగా అందుతున్న విధ్యుత్‌ను భవిషత్తులో ఎత్తి ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం వెంటనే చట్ట సవరణ బిల్లును ఉపసంహ్మరించుకోవాలని లేని ప

నరేంద్ర మోడిని విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకు లేదు

సమావేశంలో మాట్లాడుతున్న మురహరి రెడ్డి

ఎమ్మిగనూరు ఆగష్టు09 ప్రభాతవార్త: భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడిని విమర్శించేంత స్థాయి స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డికి లేదని బిజేపి ఎమ్మిగనూరు నియోజక వర్గ అసెంబ్లీ ఇంచార్జీ కెఆర్ మురహరి రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్వగృహం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోనెగండ్ల మండలం పెద్దమర్రివీడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి ప్రధాన మంత్రి నరేంద్ర మోడి రైతు వ్యతిరేఖి అన్నారు. భారతదేవంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు స్వేచ్ఛగా రైతులు తమ పండించిన పంటలను ఎక్కడైన అమ్ముకునేందుకు వీలుగా వ్యవసాయ చట్టాలను మార్చుతూ జీవో తీసుకురావడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే మార్కెట్ చెస్ వసూలు చేస్తున్నారని, కేంద్ర ప్రభుతవం కేవలం బ్రాండెడ్ రైస్‌కి మాత్రమే 5శాతం చెస్ టాక్స్ వసూలు చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యేకు సరైన సమాచారం లేక మాట్లాడుతున్నాడని తెలిపారు. ఎమ్మిగనూరు పట్టణ ప్రజల తాగునీటి సమస్య కోసం 2014-15 సంవత్సరంలో 14 ఫైనాన్స్ కింద రూ.141 కోట్లు అమృత స్కిం కింద 100 ఏకరాల భూమి చెరువు కోసం మంజూరు చేస్తే ఆ నిధులను గాజులదిన్నె ప్రాజెక్టు పైప్‌లైన్ కోసం దారిమల్లించి ఆ నీటిని తీసుకురాలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రస్తుతం వర్షాలు సంవృద్ధిగా కురుస్తుండం వల్ల పట్టణ ప్రజలకు ఏలాంటి తాగునీటి సమస్య లేదన్నారు. తాగునీటి కోసం వంద ఏకరాలు ఏర్పాటు చేసిన భూమిని ఇప్పుడు కొంతమంది రియల్ ఎస్టెట్ వ్యాపారం చేస్తూ అధికార పార్టీ నాయకులకు వాటాలు తీసుకోవడం చాలా సిగ్గుచేటన్నారు. చెరువులో పూడిక తీయకపోవడంతో నీటి సామర్థ్యం కూడ తగ్గుతూ వస్తుంది. అలాగే ఎమ్మిగనూరులో 69 బ్యాచ్ అనే ఒక రౌడి మురాను అధికార పార్టీ నాయకులు రద్దు చేశామని అంటున్నారు కానీ ఇన్ని రోజుల ఎవరు 69 బ్యాచ్‌ని పెంచి పోషించారని, ఆ బ్యాచ్ ద్వారా ఎమ్మిగనూరులో హిందువులపై దాడికి ప్రోత్సహిస్తున్నారని అలాంటి వారిపై ఫిర్యాదు చేసి అరెస్ట్ చేసిన కొన్ని గంటలలో వారు బయటికి ఎలా వస్తున్నారని, ఇలాంటి వారిని ప్రోత్సహిస్తుంది మీ పార్టీ నాయకులు కాదా..? అని ప్రశ్నించారు. అధికారం ముసుగులో ఎమ్మిగనూరు ప్రాంతం లో పేద ప్రజలకు చెందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించి రైస్ మిల్లుల్లో పాలిష్ చేసి నాణ్యమైన బియ్యంగా విక్రయించి లక్షల్లో డబ్బు సంపాదించుకుంది మీ నాయకులు కాదా..?అని ఎద్దేవ చేశారు. రియల్ ఎస్టెట్ వ్యాపారం పేరుతో కోట్లు సంపాదించుకోవడం నిజమా కాదా..? అన్నారు. బిజేపి పార్టీ వారు ఏ రోజు దౌర్జన్యాలు కానీ, ల్యాండ్ సెటిల్‌మెంట్‌లు గానీ అక్రమాలు చేయలేదన్నారు. భవిష్యత్తులో కూడ ఎమ్మిగనూరు ప్రాంత సమస్యలపై నిరంతరం బిజేపి పార్టీ పోరాడుతుందని తెలియచేశారు.

పాఠ్యపుస్తకాలను విద్యార్థులందరికి అందించాలి

-పుస్తకాలు దుర్వినియోగం అయితే కఠిన చర్యలు -డిఇఓ

పాఠ్యపుస్తకాలను తనిఖీచేస్తున్న దృశ్యం

నంద్యాల విద్య, ఆగష్టు 9, ప్రభాతవార్తః నంద్యాల జిల్లాలోని 29 మండలాల్లో అన్ని యాజమాన్యాల పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణి సక్రమంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి పి వసుంధరాదేవి పేర్కొన్నారు. మంగళవారం జిల్లాకు వచ్చిన పాఠ్యపుస్తకాలను స్టాక్‌పాయింట్ వద్ద నంద్యాల ఎంఇఓ బ్రహ్మంతో కలిసి తనిఖీచేశారు. జిల్లా మొత్తానికి సుమారుగా 15 లక్షల పాఠ్యపుస్తకాలు వచ్చాయి. నంద్యాల మండలానికి సంబందించి 1.20 లక్షల పాఠ్యపుస్తకాల్లో లక్ష పుస్తకాలు పంపిణి చేశారు. మిగిలిన పుస్తకాలు పంపిణి చేసేందుకు సిద్ధం చేసినట్లు ఎంఇఓ బ్రహ్మం తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సకాలంలో అందించాలని పుస్తకాలు దుర్వినియోగం అయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఇఓ పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి అయా యాజమాన్యాలు అన్‌లైన్‌లో ఇచ్చిన ఇండెంట్ మేరకు వారికి ప్రభుత్వం పాఠ్యపుస్తకాలను సరఫరా చేస్తుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందించి అన్‌లైన్‌లో నమోదుచేయాలని సూచించారు. తనిఖీలకు వచ్చినప్పుడు ప్రతివిద్యార్థి దగ్గర పాఠ్యపుస్తకం ఉండాలని తెలిపారు. విద్యార్థులకు అందించే జగనన్న విద్యాకానుక బ్యాగుతో పాటు పుస్తకాలు, టై, బెల్టు, షూస్, ప్రతివిద్యార్థికి అందినట్లుగా అన్‌లైన్‌లో నమోదుచేయాలని వారు ప్రతిరోజు స్కూల్‌డ్రస్‌తో పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని ఆమె అదేశించారు. విధుల పట్ల ఏఒక్కరు నిర్లక్ష్యం వహించకూడదని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు విధులు నిర్వహించాలని ఆమె పేర్కొన్నారు.

టెట్ పరీక్షలను తనిఖీచేసిన డిఇఓః మెహారం పండుగ సెలవుదినం అయినప్పటికి ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం టెట్ పరీక్షలు మంగళవారం పట్టణంలోని 4 సెంటర్లలలో పరీక్షలను నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారిణి వసుంధరాదేవి పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న పరీక్ష సెంటర్‌తో పాటు మిగిలిన సెంటర్లను కూడ పరిశీలించారు. పరీక్షల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. కంప్యూటర్ బేస్‌డ్ టెస్టు పరీక్ష కావడంతో పరీక్షలు నిర్వహణ సజావుగా జరపాలని అధికారులకు ఆమె సూచించారు.

నిత్యన్నదాన పథకంనకు విరాళం

శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు09, ప్రభాతవార్త : శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకానికి సికింద్రబాద్ వాస్తవ్యులు గండ్ల ఇంద్రసేనా అజయ్‌కుమార్ అనుదాత రూ.1,00,001/-లు మంగళవారంనాడు పర్యవేక్షకులు విజయసారధికి చెక్కును విరాళముగా అందజేసారు. అనంతరం దాతలను శ్రీస్వామి వార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

వెల్లివిరిసిన మతసామరస్యం

- కోడుమూరులో వైభవంగా మొహరం వేడుకలు - ఏటికి తరలివెళ్లిన పీర్ల దేవుళ్లు

కోడుమూరు, ఆగష్టు 9 ,ప్రభాతవార్త : కోడుమూరులో మొహరం వేడుకలు వైభవంగా జరిగాయి. మొహరం వేడుకల్లో భాగంగా మంగళవారం సాయ ంత్రం పీర్ల దేవుళ్లు ఏటికి వెళ్లే కార్యక్రమం ఎంతో అట్టహాసంగా జరిగింది. పట్ట ణంలోని పలు వీధుల్లోని పీర్ల చావిడీలలో కొలువైన పీర్ల దేవుళ్లు వారంరోజుల పాటుభక్తుల పూజలందుకున్నారు. చిన్న సరిగేసు, పెద్ద సరిగేసు రోజులలో పీర్ల దేవుళ్లను భక్తులు దర్శించి భక్తి శ్రద్దలతో పూజించారు. పెద్ద సరిగేసు రోజు పీర్ల చావిడీల ముందు ఏర్పాటు చేసిన అగ్ని గుండాల (అళాయిగుంతలు) ముందు భక్తులు, యువకులు సాసోముఆటతో చిందులు తొక్కారు. మంగళవారం సాయంత్రం పీర్ల దేవుళ్లు ఏటికి వెళ్లే కార్యక్రమం సందర్భంగా భక్తుల సంబరాలు అంబరాన్నంటాయి. పట్టణంలోని ఆయా పీర్ల చావిడీల నుంచి నిర్వాహకులు పీర్ల దేవుళ్లను పట్టణ పురవీధులగుండా ఊరేగింపుగా తీసుకురాగా యువకులుపీర్ల దేవుళ్ల ముందు డప్పు, తప్పెడ చప్పుళ్ల మధ్య సాసోము క్రీడతో చిందులు తొక్కుతూ హంగామా చేశారు. స్థానిక కోట వీధికి చెందిన అనిల్‌శర్మ ఆధ్వర్యంలో యువకులు మొహరం వేడుకల్లో సందడి చేశారు. యువకులు చేసినసందడి వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇదిలా ఉండగా ఏటికి వెళ్లే పీర్ల దేవుళ్లను చూసేందుకు పట్టణ ప్రజలు అధికసంఖ్యలో తరలి వచ్చారు. ముఖ్యంగా మహిళలు-చిన్నారులు భారీగా తరలి రావడం విశేషం. మొత్తం మీద మొహరం వేడుకల సంబరాల్లోకులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేసి మతసామరస్యాన్ని చాటారు. మొహరం వేడుకల సందర్భంగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ వి.శ్రీధర్ ఆధ్వర్యంలో ఎస్ఐ ఎం.విష్ణునారాయణయాదవ్ పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

ఏటికి వెలుతున్న పీర్ల దేవుళ్లు

ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి లక్ష్యం ఎంఎల్ఏ : ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి

ప్రజలతో మాట్లాడుతున్న ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి

దిబ్బనదొడ్డి(మంత్రాలయం), ఆగస్టు 9, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన లక్ష్యమని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని 52-బసాపురం మజారా గ్రామమైన దిబ్బనదొడ్డి గ్రామంలో వైసిపి మండల కన్వీనర్ భీ ంరెడ్డి నేతృత్వంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. లబ్దిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంఎల్ఏ దృష్టికి తెలియజేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ రాష్ట్ర యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డి, ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచ్ రాఘవరెడ్డి, తహశిల్దార్ చంద్రశేఖర్, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వేదస్వరూప, ఏపిఎం జయశ్రీ, ఇంఛార్జ్ ఎంపిడిఓ ప్రభావతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి, విద్యుత్‌శాఖ ఏఈ గోవిందు, విద్యాధికారి మొయినుద్దీన్, పిఆర్‌జెఈ నరసింహులు, ఏపిఓ తిమ్మారెడ్డి, ఆర్ఐ ఆదాము తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రరూపం దాల్చిన తుంగభద్రమ్మ

- 33గేట్లు ఎత్తివేత దిగువకు నీరు విడుదల
- నదితీర గ్రామాలకు హెచ్చరికలు జారీ

హొళగుంద, ఆగస్టు 9, ప్రభాతవార్త : ఆంధ్రా, కర్ణాటక, తెలంగాణ మూడు రాష్ట్రాలకు సాగు, తాగునీరు అందించే తుంగభద్ర జలాశయానికి మంగళవారం వరదనీరు పోటెత్తింది. దీంతో టిబి బోర్డు అధికారులు డ్యాం 33గేట్లలో 25గేట్లు మూడున్నర అడుగుల మేర, 8గేట్లు ఒకటిన్నర అడుగు మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసినట్లు బోర్డు అధికారులు తెలిపారు. నీటి నిల్వ 101.382టిఎంసిలుగా ఉందని డ్యాంలోకి వరదనీరు 1,39,909క్యుసెక్కుల నీరు ఇన్‌ఫ్లో రూపంలో డ్యాంకు చేరుతున్నట్లు అధికారులు వెల్లడించారు. అదేవిదంగా డ్యాంలోకి నీటి నిల్వ 1631.90అడుగులుగా ఉందన్నారు. 33గేట్లు ఎత్తి సుమారు 10,48,456క్యుసెక్కుల నీటిని నదికి వదిలినట్లు అధికారులు వెల్లడించారు. తుంగభద్ర జలాశయానికి ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పెద్దఎత్తున నీరు చేరుతుంది. జలాశయం రక్షణ చర్యల్లో భాగంగా గేట్లన్నీ ఎత్తి టిబి బోర్డు అధికారులు వచ్చిన వరదనీటిని వచ్చినట్లే దిగువకు వదులుతున్నారు. ఇప్పటికీ టిబి బోర్డు అధికారులు నదీతీర గ్రామాలకు ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు.

33గేట్లు ఎత్తి నీరు దిగువకు వదిలిన బోర్డు అధికారులు

జిల్లాలోని కర్నూలు, మంత్రాలయం, నందవరం, కౌతాళం పరివాహక గ్రామాల ప్రజలకు, మత్స్యకారులను స్థానిక అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. నది ఉధృతంగా ప్రవహిస్తుందని అటువైపు ఎవ్వరు వెళ్లకూడదని వారు సూచించారు. కాగా డ్యాంలో నీటినిల్వ గరిష్ట స్థాయికి చేరడంతో గత ఏడాది లాగే ఈసారి కూడ ఎల్ఎల్‌సి కింద ఖరీఫ్, రబీ సీజన్లలో వరిని పండించుకోవచ్చని ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

చెంచుల అభివృద్ధికి తోడ్పాటునందిస్తాం

సమావేశంలో మాట్లడుతున్న ఏమ్మేల్య్ శిల్పా

శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు09, ప్రభాతవార్త : ఆదిమజాతి చెంచు గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్య్ శిల్పాచక్రపాణిరెడ్డి అన్నారు. మంగళవారంనాడు ఆయన శ్రీశైలంప్రాజెక్టు కాలనీలో ఐటిడిఏ ప్రాజెక్టు ఆదికారి రవింద్రరెడ్డి ఆద్వార్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో వారు పాల్గొన్నారు. ముందుగా ఏమ్మేల్య్ శిల్పాచక్రపాణిరెడ్డి శ్రీశైలంలోని వాసవి సత్రంలో వైసిపి నాయకులతో, బూత్ కన్వీనంర్లతో, వాలంటీరిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తదుపరి సుండిపెంట చేరుకున్న ఆయన ఆదివాసి దినోత్సవ వేడుకలను పురస్కరించుకోని చెంచుల జీవన విధానం, వారి సంప్రదాయాలు తదితర వంటివాటిని తెలియపరిచే విధంగా పలు కళ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించగా ఏమ్మేల్య్ శిల్పాచక్రపాణిరెడ్డి తిలకించారు. తదుపరి చెంచులను ఉద్దేశించి మాట్లడారు. కాగా వైపిపి ప్రభుత్వం ఆదికారంలోకి వచ్చాకా చెంచుల యొక్క సమస్యలపై ప్రత్యేక శ్రద్ద కనబరచి వారి గూడేలల్లో కావాలసిన మౌలిక సదుపాయల కల ్పన, ప్రభుత్వం నుండి అమలు జరుగుతున్న పథాకాలు అమలు జరిగే విధంగా, బియ్యం కార్డులు, పెన్స్‌న్ల మంజూరు, చిన్న తరహ వ్యాపారాలకు చేయూత, చదువుకోనే వారికి నాణ్యమైన విధ్యా, చెంచుల ఆరోగ్యం శ్రద్ద తదితర వంటివాటిని అందే విదంగా చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఆర్ఓఎస్ఆర్ ద్వారా చెంచులకు భూమి పంపిణి కార్యక్రమం ద్వారా ఎంతో మంది చెంచు రైతులను ప్రోత్సహించడం జరిగిందన్నారు. అదే విధంగా చెంచులకు అవసరమైన సామాగ్రిని వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రం చీఫ్ ఇంజనీరు సుదిర్‌బాబు, ఐటిడిఏ అకౌంట్స్ ఆఫీసర్, రా స్ట్రా ఐటిడిఏ గవర్నింగ్ బాడి సభ్యులు కుడుముల మూగేన్న, అంకన్న, వైసిపి నాయకులు గుండయ్య, భరత్‌రెడ్డి, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జెఈఈ మెయిన్స్ సత్తా చాటిన వినయ్ రెడ్డి

కల్లూరు, ఆగష్టు, 09, ప్రభాతవార్త : ఆకాష్ బైజూస్ కర్నూలులో చదువుతున్న తాశీల వినయ్ రెడ్డి ఇనిస్టిట్యూట్‌కు మాత్రమే కాకుండా నగరానికి సైతం గర్వ కారణంగా నిలుస్తూ 99.94 శాతంకు పైగా మార్కులను జెఈఈ మెయిన్స్ 2022పరీక్షల రెండవ సెషన్‌లో సాధించినట్లు ఆకాష్ బైజూస్ మేనేజింగ్ డైరెక్టర్ ఆకాష్ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటెంట్ కోచింగ్ పరంగా వారి తోడ్పాటు లేకుండా అతి తక్కువ సమయంలో విభిన్న భోధనాంశాలలో మేము ఎన్నో కాన్సెప్ట్‌లను ఒడిసి పట్ట లేము అని అతను అన్నాడు జెఈఈ మెయిన్ 2022 రెండవ సెషన్‌కోసం దేశ వ్యాప్తంగా 7 లక్షల మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారని గుర్తు చేశారు. ఈ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ సంస్థ ఇటీవలే వెల్లడించింది. మా విత్యీర్థులకు డిజిటల్‌గా ఎప్పుడు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే స్టడీ మెటీరియల్స్ క్వశ్చన్ బ్యాంక్‌లను సైతం ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వర్చ్యువల్‌గా పలు స్ఫూర్తి దాయక సదస్సులు నిర్వహించడంతో పాటుగా పరీక్షల ప్రిపరేషన్ టైమ్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాల గురించి సెమినార్లను నిర్వహిండంతోనే సాధ్యమైందన్నారు. మేము పడిన కష్టానికి తగిన ప్రతిఫలం లభించడం పట్ల ఆనందంగా ఉన్నామని స్పష్టం చేశారు.

బిఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షలు ఆగష్టు 22 నుంచి

కర్నూలు విద్య, ఆగష్టు 9, ప్రభాతవార్తః రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎ ఆనందరావు అదేశాల మేరకు బి ఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షలు ఆగష్టు 22 నుంచి 27-08-2022 వరకు జరుగుతాయని డీన్ అఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ సి విశ్వనాథ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు సంబంధించిన టైంటెబుల్ అయా కళాశాలలకు పంపిణినట్లు ఆయన తెలిపారు.

అదివాసి దినోత్సవ వేడుకలు

- అదివాసిల అభ్యున్నతికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత
- ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ప్రపంచ అదివాసిల సభను ఎంపీ, ఎమ్మెల్యేలు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

నంద్యాల, ఆగష్టు 9, ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వం అదివాసిల అభివృద్ధికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని వాటిని సద్వినియోగం చేసుకొని ప్రజా స్రవంతిలో అభివృద్ధి చెందాలని ప్రభుత్వ విఫ్ గంగుల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆర్ఎఆర్ఎస్‌లో వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో ప్రపంచ అదివాసిల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, నందికోట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్, ఆర్డీఓ శ్రీనివాసులు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వుశేనయ్య, సాంఘీక సంక్షేమశాఖ ఉపసంచాలకులు చింతామణిలు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిఒక్కరికి మేలుచేయాలన్న ఉద్దేశ్యంతో వాలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టారని అడవుల్లో నివసిస్తున్న అదివాసిల అభివృద్ధికి అడుగులు వేస్తున్నారన్నారు. చాగలమర్రి మండలం డి వనిపెంట చెంచుగూడెంలో వర్షం వస్తే పెద్దవాగు వచ్చేదని పిఆర్ డిపార్టుమెంట్ ద్వారా రూ.4.5 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేయించామన్నారు. మన ప్రాంతంలో చెంచుగూడెంలు, సుగాలితాండాలు, ఏరుకలి, యానాది తదితర తెగల వారు అత్యంత వెనుకబడి ఉన్నారని వీరిని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వినూత్న పథకాలతో ముందుకు వెళ్తున్నారని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొనా ్నరు. అదివాసిల కట్టుబాట్లు, సాంప్రదాయాలు, విభిన్నరీతుల్లో ఉంటాయన్నారు. కొత్తపల్లె మండలంలో ఒకతాండ ఉందని అక్కడ చెంచుగూడెంలోని వ్యక్తులు చెడువ్యసనాలకు పాల్పడి పౌష్టికాహారలోపంతో ఉన్నారని వాడి చెడుఅలవాట్లు మాన్పించి అభివృద్ధి చేసేందుకు సంఘాలు కృషిచేయాలని కోరారు. అదివాసిల పిల్లల చదువులకు సోలార్ లైట్లు, ఇతర అభివృద్ధి పనులకు ప్రతి సంవత ్సరం ఎంపీ నిధుల కింద ఇస్తామన్నారు. అదివాసి హక్కుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ కమిషన్‌ను నియమించిందని తెలిపారు. అడవుల్లోని అదివాసిలు బాహ్య ప్రపంచానికి రావడానికి ఇష్టపడరని అక్కడే వారికి ప్రభుత్వ పథకాలు రావడానికి చర ్యలు తీసుకుంటామన్నారు. ఈసమావేశంలో గిరిజన సంఘాల నాయకులు, ఏరుకల హక్కుల పోరాట సమితి నేతలు, విద్యార్థి సంఘ నాయకులు, ప్రజానాయకులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థుల నృత్యాలు, నాటికలు అహుతులను విశేషంగా అకట్టుకున్నాయి.

ఆసుపత్రిలో అన్ని సమస్యలే

-కాలు విరిగి ఆసుపత్రికి వస్తే సర్జరీ కేంద్రం మూసేశారు

నంద్యాల హాస్పటల్, ఆగష్టు 9, ప్రభాతవార్తః పేరుగా జిల్లా అసుపత్రి ఇక్కడ అన్ని అసౌకర్యాలే విలయతాండవం చేస్తున్నాయి. ఈర్నపాడు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్‌రెడ్డి అనే వ్యక్తి కాలువిరిగి ప్రభుత్వాసుపత్రికి వచ్చారు. ఎక్స్‌రే తీశారు కానీ ఫిల్మిం బయటకు ఇవ్వరు, పెషెంట్‌కు ఇవ్వరు. నాలుగు సంవత ్సరాలుగా ఈప్రభుత్వాసుపత్రిలో ఫిల్మీంల కొరత వేధిస్తుంది. కాలువిరిగిన వ్యక్తికి సర్జరీ చేయాలని మీరు కర్నూ ్నలుకు ప్రభుత్వాసుపత్రికి వెళ్లండంటూ అక్కడ డ్యూటిలో ఉన్న డాక్టర్ చక్రవర్తి పెషెంట్‌కు సమాధానం ఇచ్చారు. ప్రభాతవార్త డాక్టర్‌ను వివరణ కోరగా ఈ ఆసుపత్రిలో సర్జరీ రూం పనిచేయడం లేదని కాబట్టి కర్నూలుకు తరలించాల్సి ఉంటుందని చెప్పారు. ఆ వార్డులో ఒక్కొక్క రూరంలో 10 చొప్పున పెషెంట్లు ఉన్నారు. రూరంలో ఉన్న ఫ్యాన్లలో ఐదు ఫ్యాన్లు తిరగడం లేదు. ప్రతిరూంలోను ఇదే పరిస్థితి డాక్టర్ మాట్లాడుతూ ఫ్యాన్లు పనిచేయడం లేదని ఆసుపత్రి నిరా ్వహకులకు రాతపూర్వకంగా తెలిపామని పేర్కొన్నారు. వార్డులోని పై కప్పుపూర్తిగా శిథిలమైంది.

శిథిలమై పడడానికి సిద్ధంగా ఉన్న అసుపత్రి పైభాగం

ఏక్షణాల ఆ పిఓపి చెక్క పెషెంట్లపై పడుతుందోనని భయం భయంగా కాలం వెల్లదీస్తున్నా ్నరు. కోట్లాది రూపాయలు ప్రభుత్వం వైద్యం కోసం ఖర్చుచేస్తున్నప్పటికి ఆ వార్డులో సమస్యలున్నప్పటికి ఆ నిదులన్ని ఏమయ్యాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వార్డులోని సమస్యలను అసుపత్రి సూపరింటెండెంట్ శేషారత్నం ప్రభాతవార్త వివరణ అడగగా సర్జరీ అపరేషన్ థియోటర్ మరమ్మత్తుల కోసం మూసేశామని పనులు పూర్తి అయిన తరువాత తెరుస్తామని తెలిపారు. అలాగే ఫ్యాన్లకు ప్రభుత్వం నుంచి నిధులు అందాయని మరమ్మత్తు పనులు చేపట్టి పెషెంట్లకు అసౌకర్యాన్ని తొలగిస్తామని ఆమె వివరణ ఇచ్చారు.

అకుమల్ల హత్య కేసులో 7మంది అరెస్టు - సిఐ నారాయణరెడ్డి

హత్య కేసులో అరెస్టు చేసిన నిందితులనుచూపిస్తున్న సిఐ

కోవెలకుంట్ల, ఆగస్టు 9, ప్రభాతవార్త : దాయదాదుల పోరుతో హత్య చేసిన 7మందిని మంగలవారము అరెస్టు చేశామని సిఐ నారాయణరెడ్డి చెప్పారు. అయన తెలిపిన వివరాల మేరకు సంజామల మండలంలోని అకుమల్ల గ్రామంలో స్థలం వివాదములో ఈ నెల 6వ తేది రాత్రి దాయాదుల మద్య ఘర్షణ జరిగిందని చెప్పారు. ఈ ఘర్షణలో దైవపుత్రుడు అనే వ్యక్తి హత్యగావించబడ్డారు. దీనితో మృతుని అన్న ప్రసాదు ఇచ్చిన పిర్యాదు మేరకు సంజామల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశామని చెప్పారు. ఈ కేసుల్లో నిందితులు పెరుమాల్ల చిన్నరాజన్న, అతని కుమారుడు రాజేష్, అతని బావ మరిది సోగసొట్ట ఓబులేసు, చిన్నరాజన్న బార్య సంజమ్మ, చిన్నరాజన్న కూతురు ఐశ్వర్య, ఓబులేసు బార్య మేరీ, మరియు అదేగ్రామానికి చెందిన సమాదానమ్మ అనే 7మందిని అకుమల్ల నుండి వసంతాపురము వెళ్లు రస్తా అదువులోకి తీసుకుని అరెస్టు చేయడము జరిగిందని చెప్పారు. వీరి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన ట్రాక్టరు ఇంజను, జాకీ, రాడ్డు, రోకలిబండను కట్టేలను స్వాదీనము చేసుకున్నామని చెప్పారు. వీరిని కోవెలకుంట్ల కోర్టులో హాజరు సరచగా వీరిని రిమాండుకు తరలించారని చెప్పారు.

ఘనంగా మొహర్రం వేడుకలు

రణమండల కొండలో భక్తుల మధ్య యేటికి వెళ్తున్న పీర్ల దేవుళ్లు

ఆదోనిటౌన్, ఆగస్టు09, ప్రభాతవార్త ; మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహ్రరం వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. తెల్లవారు జామున పీర్ల దేవుళ్లను తప్పెట్లతో ఊరేగించారు. పీర్ల దేవుళ్లకు చక్కెర, బెల్లం సమర్పించి భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. పీర్ల దేవుళ్ల వద్ద ఏర్పాటు చేసిన అగ్నిగుండం వద్ద భక్తులు, పెద్దలు సాపుసేన్ ఆడుతూ చిందులు వేశారు. ఉత్సవాల్లో భాగంగా యువకులు విచిత్ర వేషధారణలతో అలరించారు. ఈ మేరకు రణమండల కొండలో పీర్లచావిడి ముందు ప్రత్యేకంగా